నిర్భయవార్త
తెలుగు దినపత్రిక
NIRBHAYA VARTHA
Digital Editions
www.nirbhayavaartha.com
http://nirbhayavaartha.com

# నిర్భయవార్త
తెలుగు దినపత్రిక
NIRBHAYA VARTHA TELUGU DAILY



**విలేకరులు కావలెను**
తెలంగాణ, ఆంధ్ర రాష్ట్రవ్యాప్తంగా వెలువడుతున్న "నిర్భయవార్త" తెలుగు దినపత్రికకు జర్నలిజంపై ఆసక్తి కలిగి, అన్ని జిల్లాల నుండి బ్యూరో ఇన్‌చార్జ్‌లు, స్టాఫ్ రిపోర్టర్లు, ఆర్‌సి ఇంచార్జీలు మండలాల వారిగా విలేకరులు కావలెను.
సంప్రదించండి
సెల్ : 7799013939



సంపుటి : 12 సంచిక : 324 రంగారెడ్డి | గురువారం 19 మార్చి 2026 | ఎడిటర్ : బవనారి రవికుమార్ | పేజీలు : 8 | వెల : రూ॥ 1-00
Circulated To : ★ Hyderabad ★ Ranga Reddy ★ Nizamabad ★ Warangal ★ Mulugu ★ Shadnagar ★ Yadadri ★ Nalgonda ★ Karimnagar ★ Khammam ★ Medak ★ Sangareddy ★ Siddipet ★ Medchal ★ Jagityal ★ Vemulawada




ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీతో సీఎం రేవంత్ రెడ్డి, పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్, ఎంపీలు వేం నరేందర్ రెడ్డి, సురేశ్ షెట్కార్, మల్లు రవి, అనిల్ కుమార్ యాదవ్, రఘురామరెడ్డి, ఢిల్లీలో ప్రభుత్వ సలహాదారు జితేందర్ రెడ్డి, రోహిన్ రెడ్డి

# 2029లో జమిలి ఎన్నికలు

## తెలంగాణలో 2028 ఎలక్షన్స్ ఉండవ్

### నిబంధనల మేరకే ఏలూరు ఎంపీ పుట్టా మహేశ్ యాదవ్‌కు బెయిల్

### మొయినాబాద్ డ్రగ్స్ కేసులో నా ప్రమేయం లేదు

### ఈ కేసు దర్యాప్తు కోసం సిట్ వేశాం

### ఢిల్లీలో సీఎం రేవంత్ రెడ్డి చిట్ చాట్

ఢిల్లీ, నిర్భయవార్త : తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలు 2028లో ఉం దబోవని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు. ఢిల్లీలో ఆయన మీడియాతో చిట్ చాట్ చేశారు. 2029లో జమిలి ఎన్నికలు రాబోతున్నాయని తెలిపారు. ఆ లోపు చట్టసభల్లో మహిళలకు రిజర్వేషన్లు వస్తే సంతోషమేనని వ్యాఖ్యానిం చారు. మొయినాబాద్ లో బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే పైలట్ రోహిత్ రెడ్డి ఫాంహౌస్ లో జరిగిన డ్రగ్స్ కేసుపైనా సీఎం స్పందించారు. ఈ కేసులో తాను జోక్యం చేసుకోలేదని,అంతా నిబంధనల ప్రకారమే జరిగిందని చెప్పారు. ఏలూరు ఎంపీ పుట్టా మ హేశ్ కుమార్ యాదవ్ కు స్టేషన్ బెయిల్ కూడా రూల్స్ ప్రకారమే ఇచ్చారని అన్నారు. ఈ కేసు దర్యాప్తు కోసం ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని ఏర్పాటు చేసినట్టు సీఎం వివరిం చారు. అంతకుముందు పార్లమెంట్లో కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్గాంధీ, ప్రియాంకా గాంధీలను రేవంత్రెడ్డి కలిశారు. టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్కుమార్ గౌడ్తో కలిసి వెళ్లి వారితో సమావేశమయ్యారు. ఇటీవల రాజ్యసభకు ఎన్నికైన వేం నరేం దర్రెడ్డిని రాహుల్, ప్రియాంకలకు రేవంత్ పరిచయం చేశారు.ఆయన వెంట పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్, ఎంపీలు సురేశ్ షెట్కార్, మల్లు రవి, చామల కిరణ్ కుమార్ రెడ్డి, అనిల్ కుమార్ యాదవ్ తదితరులున్నారు.

# రింగ్ మాస్టర్లుగా అధికారులు.. కేటీఆర్



హైదరాబాద్, మార్చి 18 నిర్భయవార్త ప్రతినిధి: ప్రభుత్వ అధికారులపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. అసెంబ్లీ లాబీలో మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వాన్ని సర్కస్‌లా నడిపిస్తున్నారని.. అధికారులు రింగ్ మాస్టర్లుగా తయారయ్యారని అన్నారు. మూసీ రివర్ డెవలప్‌మెంట్ అధికారి, ఐఏఎస్ నర్సింహారెడ్డి.. కాంగ్రెస్ లీడర్‌లా మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. 'మూసీ ప్రాజెక్టును ఆరు నూరైనా పూర్తి చేసి తీరుతామని అనడానికి నువ్వెవరివి?' అని ప్రశ్నించారు. ప్రభుత్వ అధికారులు ఒళ్లు దగ్గరపెట్టుకోవాలని హెచ్చరించారు. అధికారులు రిటైర్ అయినా వారిని వదిలిపెట్టేది లేదన్నారు. ప్రభుత్వాన్ని తప్పుడు పనులకు ప్రేరేపిస్తున్నారని విమర్శించారు. 'కుక్క తోకను ఊపట్లేదు.. తోకే కుక్కను ఊపుతున్నట్లుంది అధికారులు, మంత్రుల తీరు' అంటూ కేటీఆర్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఇంకా కేటీఆర్ మాట్లాడుతూ.. ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్కపై విరుచుకుపడ్డారు. 57 వేల కోట్ల రూపాయల వడ్డీ లేని రుణాలు ఇచ్చామని భట్టి సభలో చెప్పిన విషయాన్ని గుర్తు చేశారు. 'అది నిజమని నిరూపిస్తే రాజీనామా చేస్తాను.. నేను ఇప్పటికీ ఆ మాటకు కట్టుబడి ఉన్నాను' అని కేటీఆర్ స్పష్టం చేశారు. మూసీ ప్రాజెక్ట్‌పై సభలో మంత్రి వచ్చి అబద్ధాలు మాట్లాడారని మండిపడ్డారు. మూసీ ప్రాజెక్ట్‌కు సంబంధించిన డీపీఆర్‌ను అసెంబ్లీలో పెట్టాలని మాజీ మంత్రి కేటీఆర్ డిమాండ్ చేశారు.

# నితిన్ గడ్కరీని కలిసిన రాహుల్, ప్రియాంక గాంధీ



న్యూఢిల్లీ, నిర్భయవార్త : కాంగ్రెస్ నేతలు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ వాద్రా బుధవారంనాడు పార్లమెంటు హౌస్‌లో కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీని కలుసుకున్నారు. రాజస్థాన్‌కు చెందిన బస్ అండ్ ట్రక్ బాడీ బిల్డర్స్ ఎదుర్కొంటున్న సమస్యలను మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. బస్ అండ్ ట్రక్ బాడీ బిల్డర్స్ అసోసియేషన్ ప్రతినిధులు కూడా ఈ సమావేశంలో పాల్గొన్నారు. అంతకముందు.. స్మాల్ మాన్యుఫ్యాక్చరర్స్ ప్రతినిధి బృందం సభ్యులు రాహుల్ గాంధీని కలిశారు. సవరించిన నిబంధనల వల్ల ధరలు, లైసెన్సులు పొందడంలో తాము ఎదుర్కొంటున్న ఇబ్బందులపై వారు ఆందోళన వ్యక్తం చేశారు. నూతన రెగ్యులేటరీ ప్రమాణాలు, హెచ్చు ఫీజుల వల్ల తాము వ్యాపారాలను మానుకోవాల్సిన పరిస్థితి తలెత్తిందని, ఇందువల్ల తామ జీవనోపాధి కోల్పోవాల్సి వస్తుందని వివరించారు.

**కేంద్ర మంత్రి హామీ**

గడ్కరీతో సమావేశానంతరం రాహుల్ గాంధీ మాట్లాడుతూ, లైసెన్స్ ప్రక్రియ ఖరీదైన వ్యవహారంగా మారడం, కాలహరణం జరుగుతుండటం వంటివి చోటుచేసుకుంటున్నాయని, ఈ విషయాన్ని గడ్కరీ దృష్టికి తీసుకెళ్లామని చెప్పారు. సాధ్యమైనంత త్వరగా సమస్యలను పరిష్కరిస్తామని గడ్కరీ హామీ ఇచ్చినట్టు రాహుల్ తెలిపారు.

# మక్కలకు.. మద్దతు!

## రైతు సమస్యలపై బీఆర్ఎస్ ఆందోళన



హైదరాబాద్, మార్చి 18 నిర్భయవార్త ప్రతినిధి : రాష్ట్రంలో మొక్కజొన్న రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని నిలదీస్తూ, రైతులకు అండగా బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు గన్‌పార్క్ నుంచి అసెంబ్లీ వరకు నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా గన్‌పార్క్ వద్ద తెలంగాణ అమరవీరుల స్థూపానికి నివాళులర్పించిన అనంతరం మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీష్‌రావు మీడియాతో మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వంపై మండిపడ్డారు. వరి వేయొద్దని, పంట మార్పిడి చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పదేపదే చెబితే.. ఆ మాటలు నమ్మి రాష్ట్రంలో రైతులు సుమారు 8 లక్షల ఎకరాల్లో మొక్కజొన్న సాగు చేశారని తెలిపారు. తీరా పంట చేతికి వచ్చాక ఆ రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం నట్టేట ముంచుతోందని అన్నారు. మొక్కజొన్న మార్కెట్లకు రావడం మొదలై ఇప్పటికే 15 రోజులు అవుతున్నా, రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికీ కొనుగోలు కేంద్రాలను ప్రారంభించకపోవడం దారుణమని మండిపడ్డారు. దీనివల్ల రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.

**మద్దతు ధరల లేకపోవడంతో..**

మొక్కజొన్నకు మద్దతు ధర ₹2400 ఉంటే.. కొనుగోలు కేంద్రాలు లేక రైతులు బయట మార్కెట్లో దళారులకు ₹1600 నుంచి ₹1700కే అమ్ముకుంటూ తీవ్రంగా నష్టపోతున్నారని తెలిపారు. పదిహేను రోజులుగా కొనుగోలు కేంద్రాలు తెరవకపోవడం చూస్తుంటే ప్రభుత్వ ఆంతర్యం ఏమిటో అర్థమవుతోందని అన్నారు. పంట అంతా దళారుల పాలైన తర్వాత, ఆ దళారుల దగ్గర ఎక్కువ ధరకు కొని వాళ్లకు మేలు చేయాలని ప్రభుత్వం చూస్తోందా అని ప్రశ్నించారు. ఈ ప్రభుత్వం రైతులకు మేలు చేస్తుందా? దళారులకు మేలు చేస్తుందా? అనేది స్పష్టం చేయాలన్నారు. ఒకవైపు మద్దతు ధర లేక నష్టపోతుంటే, మరోవైపు అకాల వర్షాలకు మార్కెట్ యార్డుల్లో, కల్లాల్లో ఆరబోసిన మొక్కజొన్న తడిచిపోయి రైతులు కన్నీరు పెడుతున్నారని తెలిపారు. గత రెండు రోజులుగా కురిసిన వడగండ్ల వానలకు మొక్కజొన్న, మామిడి సహా ఇతర పంటలకు పెద్ద ఎత్తున నష్టం జరిగిందని పేర్కొన్నారు. బడ్జెట్‌లో పంటల బీమా గురించి గొప్పగా ఊదరగొట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం.. ఆచరణలో మాత్రం అమలు చేయడం లేదని చెప్పారు. ఈ ప్రభుత్వం అటు పంటల బీమా అమలు చేయదు, ఇటు ఇన్ పుట్ సబ్సిడీ ఇవ్వదని మండిపడ్డారు.

**నష్టపోయిన రైతులకు పరిహారం ఇవ్వాలి..**

రెండు సంవత్సరాలుగా రాష్ట్ర రైతాంగానికి ఇన్ పుట్ సబ్సిడీ అందడం లేదని తెలిపారు. ప్రభుత్వం కేవలం మాటల్లో చెబుతున్నదే తప్ప, ఇప్పటివరకు నష్టపోయిన రైతులను ఆదుకునేందుకు సబ్సిడీ నిధులను విడుదల చేయడం లేదని అన్నారు. అకాల వర్షాలు, వడగండ్ల వానల వల్ల జరిగిన నష్టంపై రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుంచి వెంటనే నివేదికలు తెప్పించుకోవాలని సూచించారు. తక్షణమే ఎన్యూమరేషన్ చేసి నష్టపోయిన రైతులకు ఇన్ పుట్ సబ్సిడీ చెల్లించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. వెంటనే కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి, మద్దతు ధరకు మొక్కజొన్న కొనుగోలు చేయాలన్నారు


పాఠకులకు, ప్రకటనకర్తలకు, శ్రేయోభిలాషులకు
'పరాభవనామ' సంవత్సర
ఉగాది
శుభాకాంక్షలు
-ఎడిటర్




నిర్భయవార్త

సంపాదకీయం

గురువారం 19, మార్చి 2026

# ఎన్నికలు.. ప్రజాస్వామ్యం...

పశ్చిమ బెంగాల్, తమిళనాడు, అసోం, కేరళం, పుదుచ్చేరి అసెంబ్లీ ఎన్నికల రణరంగం ప్రారంభమైంది. పశ్చిమ బెంగాల్‌లో ఏప్రిల్ 23, 29 తేదీల్లో రెండు దఫాల్లోనూ, మిగిలిన చోట్ల ఏప్రిల్ 9న ఒకే దఫాతో ఎన్నికలు ముగుస్తాయి. ఐదు అసెంబ్లీల పరిధిలో 824 స్థానాలకు జరగనున్న ఈ ఎన్నికల్లో ఎస్ఐఆర్ ప్రక్రియతో సుమారు కోటీ 40 లక్షల మంది ఓటర్లు అనర్హులుగా మారిపోయారు. 17.4 కోట్ల మంది ఓటు హక్కు వినియోగించుకోవాల్సి ఉంది. ప్రత్యేక సమగ్ర ఓటర్ల పరిశీలన (ఎస్ఐఆర్) పేరుతో అడ్డగోలుగా అర్హుల ఓట్లను తొలగిస్తూ, ప్రతిపక్షాల, ప్రజల ప్రశ్నలకు సమాధానం ఇవ్వకుండా ఎన్నికల ప్రక్రియపైనే అనుమానాలు రేకెత్తించి... పార్లమెంట్‌లో అభిశంసన ఎదుర్కోబోతున్న చీఫ్ ఎలక్షన్ కమిషనర్ జ్ఞానేష్ కుమార్ నేతృత్వంలో ఎన్నికలు జరుగుతుండటం విచారకరం. ఓ వైపు మైనారిటీలు, మహిళల ఓట్లు ఎక్కువగా తొలగిస్తూ... మరో వైపు ఒక్క చట్టబద్ధమైన ఓటరు కూడా తన ఓటు హక్కు కోల్పోకుండా, ఒక్క అనర్హుడు కూడా ఓటు వేసే అవకాశం లేకుండా చూడటమే తన లక్ష్యమని సిఇసి సుద్దులు చెప్పడం విడ్డూరం. పశ్చిమ బెంగాల్‌లో సందేహాస్పద ఓటర్ల పేరుతో 60.06 లక్షల మంది ఓటు హక్కును అనిశ్చితిలో ఉంచడం చట్టబద్ధమైన, రాజ్యాంగ బద్ధమైన విధులను ఎలా నిర్వర్తించినట్లో ఇసి సమాధానం చెప్పాలి. హైకోర్టు మాజీ న్యాయమూర్తులతో సుప్రీంకోర్టు ఏర్పాటు చేసిన అప్పిలేట్ ట్రిబ్యునళ్లు రోజుకు లక్ష వరకూ ఫిర్యాదులను పరిష్కరిస్తున్నాయి. ప్రజా ప్రాతినిధ్య చట్టం 23(3) ప్రకారం నామినేషన్ల గడువు ముగిశాక ఎన్నికల జాబితా మారకూడదు. ఏప్రిల్ 9 నాటికి బెంగాల్‌లో 40 లక్షల వరకూ పరిష్కారమవుతాయనుకున్నా... మిగతా 20 లక్షల మంది ఓటు హక్కు గల్లంతయ్యే ప్రమాదమే అధికం. నోటిఫికేషన్ రాగానే బెంగాల్ సిఎస్, డిజిపి, హోం శాఖ కార్యదర్శి, కొల్‌కతా సిపిలను ఇసి బదిలీ చేయడం బిజెపి ప్రయోజనాల కోసమేనని లోకం కోడైకూస్తోంది. పార్టీలన్నిటికీ సమానస్థాయిలో (లెవెల్ ప్లేయింగ్ ఫీల్డ్) పోటీ పడేలా ఎన్నికలు నిర్వహించడం ఎన్నికల కమిషన్ ప్రధాన కర్తవ్యం. పశ్చిమ బెంగాల్‌లో పగ్గాలు చేజిక్కించుకోవాలని, కేరళం, తమిళనాడులోనూ కాళ్లూనుకోవాలని బిజెపి కుతంత్రాలు పన్నుతోంది. సరిహద్దు రాష్ట్రం, సున్నితమైన ప్రాంతమైన అసోంలో మైనారిటీలకు తుపాకీ గురిపెట్టిన సిఎం చిత్రాన్ని ఫేస్ బుక్‌లో పోస్టు చేయడం... రాజ్యాంగ విలువలను తుంగలో తొక్కడమే! ఓ వైపు మత విద్వేషాలు, హింసను రెచ్చగొట్టడం ద్వారా కుల, మత విభజనను తీసుకురావడం, మరోవైపు అభివృద్ధి, శంకుస్థాపనల హైడ్రామాలను అధికార సోపానాలుగా బిజెపి ఉపయోగించుకోవాలనుకుంటోంది. పదేళ్ల పాలనలో అభివృద్ధి చెందిన దేశాల జీవన ప్రమాణాలతో పోటీ పడేలా కేరళంను తీర్చిదిద్ది, తీవ్ర పేదరికాన్ని తరిమేసి, ఎన్నో ఉద్యోగావకాశాలు కల్పించిన పినరయి విజయన్ నేతృత్వంలోని లెఫ్ట్ డెమొక్రటిక్ ఫ్రంట్ ఎన్నికల సమరశంఖం పూరించింది. తొలి జాబితాలోని 81 మంది అభ్యర్థుల్లో 54 మంది సిట్టింగ్ ఎమ్మెల్యేలే ఉండటం... ప్రజానుకూల పాలనకు, ప్రజలపై ఉన్న నమ్మకానికి ప్రతీక. కేంద్రం అష్టదిగ్బంధనం చేసినా... కోవిడ్‌ను ఎదుర్కొన్న తీరు, భారీ వర్షాలతో కొట్టుకుపోయిన ముండకై -- చురల్మల బాధితుల కోసం టౌన్‌షిప్ నిర్మించడం, సంక్షేమ కార్యక్రమాలు, అభివృద్ధిని సమున్నతంగా ముందుకు తీసుకెళ్లిన ఎల్‌డిఎఫ్ ప్రభుత్వ విజన్‌కు జేజేలు పలుకుతున్న తీరు ప్రజా తీర్పుగా మారి స్ఫూర్తిదాయక విజయాన్ని అందిస్తుందని ఆశిద్దాం. మతోన్మాద ఎత్తుగడలకు వత్తాసు పలుకుతూ, మహిళా మంత్రిపై దాడికి పురికొల్పిన కాంగ్రెస్ నేతృత్వంలోని యుడిఎఫ్‌కు బుద్ధి చెప్పేందుకు ప్రజలు సమాయత్తమవుతున్నారు. కేంద్రం నిధులను నిలిపివేసినా పోరాడిన తమి0ళనాడులో డిఎంకె నేతృత్వంలోని ప్రభుత్వం రెండోసారి అధికారాన్ని నిలబెట్టుకునేందుకు ప్రజాతీర్పును కోరుతోంది. కునారిల్లుతున్న అన్నాడిఎంకెతో కలిసి ఎన్నికలను ఎదుర్కొంటే పెద్దగా ఫలితం ఉండదని భావించిన బిజెపి... కొత్తగా రాజకీయాల్లోకి వచ్చిన స్టార్ హీరో విజరు టివికె పార్టీని ఆ కూటమిలోకి తీసుకొచ్చేందుకు శతవిధాలా ప్రయత్నిస్తోంది. తొక్కిసలాట కేసులు, సినిమా విడుదలను అడ్డుకోవడం ద్వారా ఒత్తిడి తీసుకొస్తోంది. రాజ్యాంగ విలువలను నిలిపేవిగా, అయిదు రాష్ట్రాల్లో ఎన్నికలు ప్రశాంతంగా, ప్రజాస్వామ్య యుతంగా జరగాలని ఆశించడమే మన వంతు!

# 16వ ఆర్థిక సంఘ సిఫార్సులు స్థానిక సంస్థలకు సంస్కరణల ఉరి




పదహారవ ఆర్థిక సంఘం 2026-31 కాలానికి సమర్పించిన సిఫార్సులను కేంద్ర ప్రభుత్వం 2026-27 బడ్జెట్‌తో పార్లమెంట్‌లో ప్రవేశపెట్టింది. కేంద్ర పన్ను ఆదాయాల పంపిణీలో రాష్ట్రాలకు, స్థానిక సంస్థలకు జరుగుతున్న తీవ్ర అన్యాయాన్ని సరిచేయమని రాష్ట్రాలు విజ్ఞప్తులు చేసినా 16వ ఆర్థిక సంఘం ఏ ఒక్కటీ పరిగణలోకి తీసుకోలేదు. మొత్తం నయా ఉదారవాద భావజాల చట్రంలోనే సిఫార్సులు చేసింది. ఇవి కేంద్రం యొక్క ఆర్థిక కేంద్రీకరణను మరింత తీవ్రం చేస్తాయి. రాష్ట్రాలను ఇంకా ఆర్థిక సంక్షోభంలోకి నెట్టడంతో పాటు రాష్ట్రాల బడ్జెట్లపై కేంద్ర నియంతృత్వ పోకడలను పెంచుతాయి. స్థానిక సంస్థల అధికారాలను మరింత నిర్వీర్యం చేయడంతోపాటు బలవంతపు సంస్కరణలు వేగంగా అమలు చేయనున్నారు. కేంద్ర పన్నుల్లో 15వ ఆర్థిక సంఘం కాలంలో రాష్ట్రాలకు అమలు జరిపిన 41 శాతం వాటానే 16వ ఆర్థిక సంఘం సిఫార్సు చేయడం రాష్ట్రాలను తీవ్ర నిరాశపర్చింది. కనీసం కేంద్ర పన్నుల్లో 50 శాతం రాష్ట్రాల వాటాగా నిర్ణయించాలని ఆర్థిక సంఘాన్ని రాష్ట్రాలు కోరాయి. దీనిని ఆర్థిక సంఘం పూర్తిగా పెడచెవిన పెట్టింది. సెస్, సర్‌చార్జీలను కూడా కేంద్ర విభజిత పన్ను ఆదాయాల్లో కలపకుండా రాష్ట్రాలకు, స్థానిక సంస్థలకు హాని చేసింది. రెవిన్యూ లోటు గ్రాంట్లను, రంగాలకు రాష్ట్ర-నిర్దిష్ట గ్రాంట్లను నిలిపివేయాలని సిఫార్సు చేసింది. ఈ చర్య రాష్ట్రాలను తీవ్రంగా బలహీనపరుస్తుంది. ఇంతేకాక రాష్ట్రాల ఆర్థిక లోటును 3 శాతానికి నియంత్రించాలని, రాష్ట్రాల బడ్జెటేతర అప్పులను కూడా బడ్జెట్ ఖాతాలోకి తీసుకురావాలనే ప్రమాదకర సిఫార్సులు చేసింది. పట్టణ, స్థానిక సంస్థలకు వచ్చే ఐదేళ్లకు రూ.7.91 లక్షల కోట్లు కేటాయించారు. ఇందులో 45:55 నిష్పత్తిలో పట్టణ స్థానిక సంస్థలకు రూ.3.48 లక్షల కోట్లు, గ్రామీణ స్థానిక సంస్థలకు రూ.4.35 లక్షల కోట్లుగా విభజించారు. ఏడాదికి 15వ ఆర్థిక సంఘం కన్నా రెట్టింపు నిధులు కేటాయించామని కేంద్ర ప్రభుత్వం గొప్పలు చెప్పుకుంటున్నది. నిధుల పరిమాణంలో పెరుగుదల ఉన్నట్లు పైకి కనిపించినా, స్థూల జాతీయోత్పతి (జిడిపి)తో పోల్చి చూస్తే 15వ ఆర్థిక సంఘం కాలపరిధిలో బదిలీ చేసిన నిధులకంటే ఎక్కువ కేటాయించలేదు. 15వ ఆర్థిక సంఘం కాలంలో జిడిపి లో 0.13 శాతం నిధులు పట్టణ, గ్రామీణ స్థానిక సంస్థలకు బదిలీ కాగా, 16వ ఆర్థిక సంఘం ఐదేళ్లకు కేటాయించిన నిధులు కూడా 0.13 శాతానికి మించి లేవు. పైపెచ్చు 15వ ఆర్థిక సంఘం కాలంలో కేటాయించిన నిధుల్లో సుమారు రూ.35 వేల కోట్లు బదిలీ చేయకుండా కేంద్ర ప్రభుత్వం తొక్కిపెట్టేసింది. మొత్తంగా రాబోయే ఐదేళ్లకు పట్టణ, గ్రామీణ స్థానిక సంస్థలకు కేటాయించిన రూ.7.91 లక్షల కోట్ల నిధులను తలసరి గ్రాంట్‌గా చూస్తే కేవలం రూ.5,650 మాత్రమే వస్తుంది. అభివృద్ధి చెందిన దేశాలను పరిశీలిస్తే స్థానిక సంస్థలకు ఆ దేశాల జిడిపిలో 2 నుండి 5 శాతం మధ్య నిధులు కేటాయిస్తున్నాయి. భారత పట్టణ రంగాన్ని ప్రత్యేకంగా చూస్తే దేశ జిడిపి లో 66 శాతం, కేంద్ర పన్నుల ఆదాయాల్లో సుమారు 90 శాతం పట్టణ ప్రాంతాల నుండే వస్తున్నది.

2031 నాటికి పట్టణ జనాభా 41 శాతానికి (60 కోట్లకు) పైగా పెరుగుతుందని ఆర్థిక సంఘం పేర్కొన్నది. పెట్టుబడులకు, ఆర్థిక వృద్ధికి నగరాలు చోదక శక్తులని ఊదరగొడుతున్నారు. నిధులు మాత్రం దీనికి అనుగుణంగా కేటాయించడం లేదు. పదహారవ ఆర్థిక సంఘం స్థానిక సంస్థలకు కేటాయించిన నిధులను కూడా స్థానిక సంస్థల అవసరాలకు అనుగుణంగా వినియోగించుకోవ డానికి అవకాశం లేకుండా అనేక నిబంధనలు, షరతులు విధించడంతో పాటు ప్రమాదకరమైన సంస్కరణలను ముడిపెట్టింది. గత ఆర్థిక సంఘాలు విధించిన షరతుల కన్నా ఇంకా వీటిని తీవ్రతరం చేసింది. వీటిని విధించవద్దని రాష్ట్రాలు విజ్ఞప్తి చేసినా పెడచెవిన పెట్టింది. స్థానిక సంస్థలకు కేటాయించిన మొత్తం రూ.7.91 లక్షల కోట్ల నిధుల్లో 80 శాతం ప్రాథమిక (బేసిక్) గ్రాంట్లకుగాను, 20 శాతం పని తీరు ( పెర్ఫార్మెన్స్) ఆధారిత గ్రాంట్లుగా విడగొట్టింది. ప్రాథమిక గ్రాంట్లను తిరిగి 50: 50 నిష్పత్తిలో నియంత్రిత (టైడ్), నియంత్రణ లేని (అన్ టైడ్) గ్రాంట్లుగా విభజించింది. నియంత్రిత గ్రాంట్లు అంటే ఆర్థిక సంఘం నిర్ణయించిన పారిశుధ్యం, ఘన వ్యర్థాల నిర్వహణ, మంచినీటి నిర్వహణకు మాత్రమే వినియోగించా లి. ఇతర అవసరాల కు వినియోగి ంచుకోకూడదని షరతు విధించింది. అవసరం వున్నా లేకున్నా వీటిపైనే తప్పని సరిగా ఖర్చు చేయాలి. నియంత్రణ లేని గ్రాంట్లు మాత్రం స్థానిక సంస్థలు, స్థానిక అవసరాలకు అనుగుణంగా వినియోగి ంచుకోవడానికి అనుమతి ఇచ్చింది. వేతనాలకు మాత్రం వినియోగించు కో కూడదని షరతు విధించింది. మొత్తం స్థానిక సంస్థల కేటాయింపుల్లో పని తీరు ఆధారిత 20 శాతం గ్రాంట్లను సంస్కరణలకు ముడిపెట్టింది. ఈ 20 శాతం గ్రాంట్లలో తిరిగి సగ భాగాన్ని రాష్ట్ర ప్రభుత్వ పనితీరు గ్రాంట్లకు కేటాయిం చింది. వీటిని వినియోగించు కోవాలంటే రాష్ట్ర ప్రభుత్వం, స్థానిక సంస్థలు రెండూ తప్పనిసరిగా సంస్కరణలు అమలు చేయాల్సిందే. గత మూడు ఆర్థిక సంఘాలు విధించిన నిబంధనలు, షరతులు, సంస్కరణలు కంటే ఇవి చాలా తీవ్రమైనవి. స్థానిక సంస్థలు నిధులు వినియోగించుకోవాలంటే రాష్ట్ర ప్రభుత్వాలు తమ పరిధిలో రాజ్యాంగ నిబంధన ప్రకారం కేంద్రం లాగా తప్పకుండా ఐదేళ్లకొకసారి రాష్ట్ర ఆర్థిక సంఘాన్ని నియమించాలి. ఆ సంఘం ఇచ్చిన సిఫార్సులపై రాష్ట్ర ప్రభుత్వం తీసుకునే చర్యల నివేదిక (యాక్షన్ టేకెన్ రిపోర్ట్)ను ఆరు నెలలలోపు రాష్ట్ర శాసనసభలో ఆమోదం తీసుకోవాలి. స్థానిక సంస్థలకు తప్పని సరిగా సకాలంలో ఎన్నికలు జరపాలి. అలాగే స్థానిక సంస్థలు వాటి జమ ఖర్చుల ఖాతాలను ఆడిట్ జరిపించి వెబ్‌సైట్లో పెట్టాలి. ఈ నిబంధనలు పాటిస్తేనే నిధులు పొందటానికి స్థానిక సంస్థలు అర్హత పొందుతాయి. ఇవి కొన్ని ముఖ్యమైనవి అయినా, ఇవి రాష్ట్రాలు, స్థానిక సంస్థలు వాటి పరిధిలో తగిన ప్రాధాన్యతలు నిర్ణయించుకునే హక్కును కోల్పోవడానికి, కేంద్రం యొక్క ప్రాధాన్యతలను, షరతుల పథకాలను రాష్ట్రాలపై రుద్దటానికి ఉపయోగపడతాయి. అంతేగాక ఈ నిబంధనల్లో చాలా చిక్కులు, సమస్యలు కూడా ఉన్నాయి. ఉదాహరణకు ఒక మున్సిపల్ కార్పొరేషన్ చుట్టూ ఉన్న గ్రామాలను విలీనం చేసేటప్పుడు ఆ సమస్య కోర్టులో వివాదంగా మారి విలీన ప్రక్రియ నిలిచిపోయి ఎన్నిక జరగకపోతే ఆ నగర పాలక సంస్థకి నిధులు రావు. రాష్ట్రంలో చాలా పట్టణ సంస్థలకు ఎన్నికలు జరగకుండా కోర్టు వివాదాల్లో ఉన్న విషయం తెల్సిందే. అంతేగాక ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం విజయవాడ, తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్లలోకి నగర శివారు గ్రామాలను విలీనం చేయటానికి ప్రభుత్వం నిర్ణయిస్తూ జీవో కూడా విడుదల చేసింది. 2028 సంవత్సరం నాటి కొత్త జనాభా లెక్కల ఆధారంగా జరిగే వార్డుల విభజన ప్రతిపాదనపై కోర్టులో కేసు వల్ల విభజన ప్రక్రియపై స్టే వచ్చి ఎన్నికలు జరపకపోతే వాటికి కూడా ఆర్థిక సంఘం నిధులు రావు. ఎ.పి లో గత పన్నెండేళ్ల నుండి ఆర్థిక సంఘం నిర్ణయాలు, సిఫార్సుల అమలు ఒక ఫార్సుగా మారింది. ఇపుడు రాష్ట్ర ఐదవ ఆర్థిక సంఘం నివేదిక ఇచ్చి ఏడాది దాటింది. నేటికీ సిఫార్సులు ఆమోదించలేదు. ఇదే పరిస్థితి కొనసాగితే కేంద్రం నిధులు ఇవ్వదు. పైపెచ్చు రాష్ట్ర ప్రభుత్వాలు తమ సొంత పన్ను ఆదాయాల్లో కనీస స్థాయిలో నిధులు స్థానిక సంస్థలకు బదిలీ చేస్తేనే ఆర్థిక సంఘ నిధులు బదిలీ అవుతాయని మరో మెలిక పెట్టింది. ఇవిగాక స్థానిక సంస్థలు తమ పరిధిలో సొంత ఆదాయాలు ప్రతి ఏడాది పెంచుకోవాలి. కనీసం ప్రతి ఏడాది 1.025 శాతం పన్ను ఆదాయాలు పెరగాలని నిబంధన విధించింది. గ్రామ పంచాయతీల్లో ప్రతి ఇంటి నుండి పన్నులు, యూజర్ చార్జీల ద్వారా కనీసంగా ఏడాదికి రూ.1200 వసూలు చేయాలని మరొక షరతును కూడా విధించింది. దీంతోపాటు ఆస్తి పన్ను పెంపు, యూజర్ చార్జీల విధింపునకు స్థానిక సంస్థల చట్టాల్లో అవసరమైన మార్పులు రాష్ట్ర ప్రభుత్వాలు చేయాలి. ఆంధ్ర ప్రదేశ్‌లో ఆస్తి పన్నును ఆస్తి విలువ ఆధారంగా మదింపు పద్ధతి అమలుతో పాటు ప్రతి ఏడాది 15 శాతం పన్ను పెంపు విధానాన్ని 2021 నుండే అమలులోకి తీసుకొచ్చిన విషయం తెలిసిందే. ఇప్పుడు స్థానిక సంస్థల ఆస్తి పన్ను ఆదాయ పెరుగుదలను రాష్ట్ర జిడిపితో ముడిపెట్టారు. అలాగే మంచినీరు, పారిశుధ్యం, ఘన వ్యర్థాలు, మురుగునీటి నిర్వహణ, వీధి లైట్లు, రోడ్లు తదితర మౌలిక సదుపాయాలు, పౌర సేవల కార్యకలాపాలు, నిర్వహణ (ఆపరేషన్ అండ్ మెయింటెనెన్స్) మొత్తం వ్యయాన్ని రాబట్టాలని ఆదేశించారు. వీటి అమలుపై ప్రైవేట్ సంస్థలతో తనిఖీ చేయించి ఆ నివేదికలను కేంద్రానికి కూడా పంపాలి. వీటి అమలు పనితీరు మదింపును బట్టి స్థానిక సంస్థలు నిధులు పొందుతాయి. అలాగే మండల ప్రజా పరిషత్తులు, జిల్లా పరిషత్తులు కూడా గ్రామీణ స్థానిక సంస్థలకు కేటాయించిన నిధుల్లో 20 శాతం, 10 శాతం చొప్పున నిధులు పొందాలంటే తప్పనిసరిగా గ్రామ పంచాయతీల్లో కనీసం 75 శాతం సంస్కరణలు అమలు చేయటానికి ఈ సంస్థలు పర్యవేక్షణ చేయాలనే నిబంధన కూడా విధించారు. పట్టణ స్థానిక సంస్థలకు కేటాయించిన నిధుల్లో 10 నుండి 40 లక్షల మధ్య జనాభా ఉన్న 22 నగరాలకు మురుగునీటి పారుదల నిర్వహణ కోసం ప్రత్యేక మౌలిక సదుపాయాల కింద రూ.56 వేల కోట్లు కేటాయించారు. ఆంధ్ర ప్రదేశ్‌లో విశాఖపట్నం, విజయవాడ నగరాలను ఎంపిక చేశారు. దీని కింద ఏ నగరమైనా మురుగు నీటి పారుదల (అండర్ గ్రౌండ్ డ్రైనేజ్) ప్రాజెక్ట్ చేపట్టాలంటే దానికయ్యే ఖర్చును పూర్తిగా ఇవ్వదు. ప్రాజెక్టు వ్యయంలో 60 శాతం మాత్రమే కేంద్రం ఇస్తుంది. మిగిలిన 40 శాతం రాష్ట్రం, స్థానిక పట్టణ సంస్థలు భరించాలి. అంటే ఈ ప్రాజెక్టులను కూడా ప్రభుత్వ ప్రైవేట్ భాగస్వామ్యం (పిపిపి) కింద చేపట్టాల్సి ఉంటుంది. ఇప్పటికే కేంద్ర ప్రాయోజిత పథకాల ద్వారా అనేక నగరాల్లో పిపిపి విధానాన్ని అనేక మౌలిక సదుపాయాల్లో అమలు చేస్తున్నారు. లక్ష జనాభా దాటిన నగర శివారు ప్రాంతాలను విలీనం చేసే నగరాలకు గ్రామీణ, పట్టణ మార్పు విధానం (రూరల్, అర్బన్ ట్రాన్స్‌మిషన్ పాలసీ) కింద రూ.10 వేల కోట్లు నిధులు కేటాయించారు. ఈ నిధులు పొందాలంటే ప్రతి రాష్ట్రం ముందుగా గ్రామీణ, పట్టణ మార్పు విధానం రూపొందించాలి. ఆ తర్వాత మాత్రమే వీటిని పొందటానికి అర్హత ఉంటుంది. ఇది చాలా ప్రమాదకర నిర్ణయం. నిధుల ఎరేసి బలవంతాన శివారు గ్రామాలను పట్టణాల్లోకి విలీనం చేసి పట్టణ జనాభా పెంచాలనే చర్యకు కేంద్రం పాల్పడుతోంది. ఈ ప్రక్రియ ద్వారా స్థానిక సంస్థల ఆదాయాలు పెంచాలనే కుట్ర కూడా దాగి వుంది. పదహారవ ఆర్థిక సంఘం సిఫార్సులు స్థానిక సంస్థలను ప్రమాదకర సంస్కరణల వైపు బలవంతంగా నెడుతున్నాయి. ఇవి ప్రజలపై తీవ్ర ఆర్థిక భారాలకు దారితీస్తాయి. స్థానిక సంస్థలను అప్పులు, బాండ్ల రుణ ఊబిలోకి దించుతాయి. పౌర సేవలు, మౌలిక సదుపాయాలు అన్నీ ప్రైవేట్ గుత్త వ్యాపార సంస్థల పరమవుతాయి. 73, 74 రాజ్యాంగ సవరణ స్ఫూర్తినే దెబ్బతీస్తాయి.

# ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో డ్రైనేజీల పరిశుభ్రత

### పనులను పర్యవేక్షిస్తున్న గ్రామ సర్పంచ్ మేదరి వీర ప్రతాప్



సింగరేణి మార్చి 18 నిర్భయవార్త రిపోర్టర్.: కారేపల్లి గ్రామపంచాయతీలో 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా బుధవారం నాడు గ్రామ పురవీధుల్లో సైడ్ డ్రైనేజ్ కాలువల పరిశుభ్రత కార్యక్రమం చేపట్టారు. డ్రైనేజ్ కాలువలో పేరుకుపోయిన మట్టి, చెత్త, చెదారమున తొలగించారు. గ్రామ సర్పంచ్ మేదరి వీర ప్రతాప్, గ్రామ కార్యదర్శి నెహ్రూ, వార్డు సభ్యులు జరుగుతున్న పనులను స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ తెలుపుతూ గ్రామ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలు భాగంగా గ్రామ పరిశుభ్రత పై దృష్టి పెట్టి పనులు శరవేగంగా జరుగుతున్నాయని రాబోయే కాలంలో ఎటువంటి సమస్యలు తలెత్తకుండా పనులు చకాచగా జరుగుతున్నాయని తెలిపారు. ప్రతి ఒక్క ఇంటి ఆవరణ చెత్తాచెదారం లేకుండా శుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ టోనీ, కార్యదర్శి నెహ్రూ వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కోమటిరెడ్డి వెంకటరెడ్డిని మంత్రివర్గం నుండి తొలగించాలి

### బలహీన వర్గాలకు చెందిన వ్యక్తి టీపీసీసీ అధ్యక్షునిగా ఉంటే ఇంత ఓర్వలేని తనమా...: బీసీ జేపీసీ రాష్ట్ర కన్వీనర్ లింగంగౌడ్



మిర్యాలగూడ నిర్భయవార్త ప్రతినిధి : జనాభాలో 60 శాతం పైగా ఉన్న బీసీలను అడుగడుగునా అవమానిస్తూ,ఆత్మగౌరవాన్ని, దెబ్బతీస్తు బీసీల ద్రోహిగా మారి, కులగజ్జితో వ్యవహరిస్తున్న రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని మంత్రి పదవి నుండి తక్షణమే తొలగించాలని బీసీ జేపీసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగంగౌడ్ కాంగ్రెస్ పార్టీ అధిష్టానాన్ని డిమాండ్ చేశారు. నిన్న అసెంబ్లీ లాబీలో కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ టీపీసీసీ అధ్యక్షుడిగా జగ్గారెడ్డి అయితే 100 సీట్లు గెలుస్తామని,పార్టీ రాష్ట్రంలో ఇంకా పుంజుకుంటుందనీ మాట్లాడడం చూస్తే బీసీలపై ఆయనకు బిసిల పట్ల పచ్చి వ్యతిరేకత ఉన్నట్లు స్పష్టం అవుతుందని లింగంగౌడ్ అన్నారు.ఆ విధంగా కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడటాన్ని నిరసినస్తూ పట్టణంలో నిరసన వ్యక్తం చేశారు.టీపిసిసి అధ్యక్షులుగా మహేష్ కుమార్ గౌడ్ నియమాకం జరిగిన తర్వాత తెలంగాణ రాష్ట్రంలో బీసీ కులగణన జరగడం,కాంగ్రెస్ పార్టీ పదవుల నియామకాలు 70 శాతం బహుజనులకు కేటాయించడం, డిసిసి అధ్యక్షులు నియామకాలలో బీసీలకు ప్రాధాన్యత కల్పించడం, ఎమ్మెల్సీ పదవులలో బీసీ ఎస్సీ ఎస్టీ మహిళ కేటాయించడం, నిన్న మొన్న జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికలు, మున్సిపల్ ఎన్నికలలో బీసీలు పెద్ద ఎత్తున గెలవడంతో, ఇది జీర్ణించుకోలేని కోమటిరెడ్డి పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ను తొలగిస్తే రెడ్డి రాజ్యం కు అడ్డు ఉండదని ఉద్దేశంతో కోమటిరెడ్డి బలుపెక్కిన మాటలు మాట్లాడు తున్నాడని లింగంగౌడ్ మండి పడ్డారు.కాంగ్రెస్ పార్టీ అధిష్టానశీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బీసీల పట్ల ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్న బీసీలకు వ్యతిరేకంగా వ్యవహరిస్తున్న మంత్రి కోమటిరెడ్డిని మంచి వర్గం నుండి తక్షణమే తొలగించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో:: బీసీ జేపీసీ పట్టణ అధ్యక్షులు బంటు వెంకటేశ్వర్లు ముదిరాజ్ దోనేటి శేఖర్ సత్య ప్రకాష్ నాయుడు, సురేష్ యాదవ్ మురళీకృష్ణ ప్రశాంత్ రవితేజ హేమంత్ ఆర్యన్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా ప్రభుత్వం మైనార్టీల సంక్షేమానికి ఎల్లప్పుడు కృషి చేస్తుంది



మిర్యాలగూడ నిర్భయవార్త ప్రతినిధి : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో రంజాన్ మాస సందర్భంగా మిర్యాలగూడ పట్టణంలోని సీతారాంపురం మస్జీద్



ఏ ఆరాఫత్) చిన్న మస్జీద్ నందు ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేయడం జరిగింది.. ఈ కార్యక్రమంలో.సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ మున్సిపల్ చైర్మన్ చిలుకూరి సుధా బాలకృష్ణ వైస్ చైర్మన్ గుడిపాటి శిరీష నవీన్ కౌన్సిలర్స్, ప్రభుత్వం అధికారులు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముస్లిం మైనారిటీ సోదరులకు ప్రజా ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని అన్నారు.. కుల మతాలకు అతీతంగా అందరం సోదర భావంతో మెలుగుతూ మన ఐకమత్యాన్ని ఈ సమాజానికి ఒక సందేశంగా పంపాలి అని అన్నారు..ఎమ్మెల్యే బిఎల్ఆర్ ఆధ్వర్యంలో మిర్యాల గూడ పట్టణంలో.7 గురు మైనారి టీ కౌన్సిలర్స్ కి రాజకీయంగా అవకాశం కల్పించడం జరిగింది. అలాగే 40 లక్షల వ్యయంతో బంగారు గడ్డలోని ఈద్గా నందు సీసీ మంజూరు చేయడం జరిగింది.70 లక్షల వ్యయంతో అవంతి పురం లోని ఈద్గా లో సీసీ నిర్మించడం జరిగింది.5 లక్షలతో పట్టణంలోని చిన్న మస్జీద్, పెద్ద మస్జీద్ ల వద్ద ఇమాక్స్ లైట్స్ ఏర్పాటు చేయడం జరిగింది. అలాగే బంగారుగడ్డ లోని ఈద్గా చుట్టూ ప్రహరీ గోడ నిర్మాణానికి ఎస్టిమేషన్ వేయడం జరిగింది..

అదేవిధంగా ముస్లిం మైనారిటీ సోదరుల సంక్షేమం కోసం ప్రజా ప్రభుత్వం ఎల్లప్పుడూ ముందుంటుందని అన్నారు..అలాగే మిర్యాలగూడ నియోజకవర్గ ముస్లిం సోదరులకు అందరికీ ముందస్తు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేసారు..

# తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య పర్యటన..



భద్రాచలం 18 మార్చ్ నిర్భయ వార్త ప్రతినిధి: తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య మూడు రోజుల పర్యటనలో భాగంగా బుధవారం నాడు సారపాక లోని బిపిఎల్ గెస్ట్ హౌస్ చేరుకున్నారు. బిపిఎల్ గెస్ట్ హౌస్ కు చేరుకున్న ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య బృందానికి డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారి అశోక్, ఎస్సీ డెవలప్మెంట్ ఆఫీసర్ శ్రీమతి శ్రీలత, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ ఉపేందర్ ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో



బూర్గంపాడు తాసిల్దార్ రామకృష్ణ ప్రసాద్, దమ్మపేట ఏ టి డి ఓ చంద్రమోహన్, భద్రాచలం ఏ ఎస్ డబ్ల్యూ హనుమంతరావు, ఏ ఎస్ డబ్ల్యూ ఓ/హెచ్ డబ్ల్యు ఓ పాల్వంచ సి హెచ్ అక్షయ్ మరియు గిరిజన సంక్షేమ శాఖ, ఎస్సీ కార్పొరేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


# పలు సమస్యలపై అడిషనల్ డీసీపీ లా, ఆర్డర్ ప్రసాదరావును కలిసిన టీజేఎంయు యూనియన్ నాయకులు.






ఖమ్మం మార్చి 18 నిర్భయవార్త రిపోర్టర్.: తెలంగాణ జర్నలిస్ట్ మీడియా యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు ఐ ప్రభాకర్ ఆధ్వర్యములో జర్నలిస్టుల పలు సమస్యలపై అడిషనల్ డి సి పి లా డఆర్డర్ ప్రసాదరావు నీ కలసిన యూనియన్ కమిటీ నాయకులు. ఖమ్మం జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఐ ప్రభాకర్ ఆదేశానుసారం ప్రెస్ క్లబ్ మరల పునః ప్రారంభించాలనే ఉద్దేశముతో జిల్లా కమిషనర్ ఆఫ్ పోలీస్ వారిని కలిసేందుకు కార్యాలయమునకు వెళ్లగా వారు అందుబాటులో లేని కారణంగా అడిషనల్ డి సి పీ లా డఆర్డర్ ప్రసాదరావు నీ కలవాలని సూచించగా వారిని కలసి ఖమ్మం జిల్లా ప్రెస్ క్లబ్ గురించి గతములో జరిగిన కొన్ని ముఖ్యమైన విషయాలను చర్చించి వారితో మాట్లాడటం జరిగింది.వారు ఈ విషయములో సానుకూలంగా స్పందించి పలు సూచనలు సలహాలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు ఖమ్మం జిల్లా అధ్యక్షులు ఎండి ఫసుద్దీన్,జిల్లా ప్రధాన కార్యదర్శి అదేర్ల నాగరాజు, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రావెల రవి కుమార్,జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ రాజారత్నం కే,జిల్లా ఎక్జిక్యూటివ్ మెంబర్ నరేంద్ర కుమార్,జిల్లా ఎక్స్యూటివ్ మెంబర్ వెంకటేశ్వర్లు,ఖమ్మం డివిజన్ అధ్యక్షుడు సాల్మన్ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమంగా మట్టి తరలిస్తున్న లారీలు పట్టివేత



సింగరేణి మార్చి 18 నిర్భయవార్త రిపోర్టర్.: సింగరేణి మండల పరిధిలోని గుట్టకిందగుంపు గ్రామపంచాయతీ పరిధిలో గల గంగమ్మ దేవి గుట్ట ను అక్రమంగా ఎటువంటి పర్మిషన్ లేకుండా అక్రమంగా జెసిబి లో సహాయంతో మట్టి తోలకాలు చేస్తూ లారీల ద్వారా తరలిస్తుండగా భాగ్యనగర్, కారేపల్లి ప్రాంతాల మీదుగా ఇతర ప్రాంతాలకు తరలిస్తుండగా అనేక ఇబ్బందులు కలుగుతూ ఉండగా మైన్స్ అధికారులు అకస్మాత్తుగా అక్రమంగా తరలిస్తున్న లారీలను పట్టుకొని కారేపల్లి పోలీస్ స్టేషన్ కు తరలించి కేసు నమోదు చేసినట్లు కారేపల్లి ఎస్సై తెలిపారు.

# ఉద్యోగం రాలేదన్న మనస్తాపంతో యువతి ఆత్మహత్య



ఉమ్మడి ఖమ్మం జిల్లా నిర్భయవార్త ప్రతినిధి : ఖమ్మం రూరల్ పరిధిలోని తెల్దారుపల్లి గ్రామంలో భవాని (25) అనే యువతి ఆత్మహత్య చేసుకున్నట్లు స్థానికులు వివరించారు. బుధవారం ఉద్యోగం రావడం లేదన్న మనస్తాపంతో ఆత్మహత్య చేసుకున్నట్లు వివరించారు. పీజీ చదివిన భవాని, పోటీ పరీక్షలకు సిద్ధమవుతుండగా, నోటిఫికేషన్లు రాకపోవడంతో తీవ్ర మనస్థాపానికి గురైంది. మంగళవారం గడ్డి మందు తాగిన ఆమెను కుటుంబ సభ్యులు ఆసుపత్రికి తరలించగా, చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందింది. తల్లి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు
నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# జవహార్ నవోదయ విద్యాలయం ఫలితాలలో ప్రతిభ చాటిన భవ్య శ్రీ




గజ్వేల్ నిర్భయవార్త ప్రతినిధి :మర్కుక్ మండలం అంగడికిష్టాపూర్ పాఠశాలలో ఐదవ తరగతి చదువుతున్న. పి . భవ్య శ్రీ అనే విద్యార్థిని బుధవారం రోజున వెలువడిన జవహర్ నవోదయ విద్యాలయం 2026 ఫలితాలలో అద్భుత ప్రతిభ కనబరిచి ఆరవ తరగతికి ఎంపికైంది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాలకిషన్ , ఉపాధ్యాయుల బృందం భవ్య శ్రీ ని అభినందించడం జరిగింది.

# రైతులకు నానో యూరియా వినియోగంపై అవగాహన కార్యక్రమం

**మిర్యాలగూడ వ్యవసాయ అధికారి సైదా నాయక్**




మిర్యాలగూడ, నిర్భయవార్త ప్రతినిధి : మిర్యాలగూడ మండలం ఐలాపురం గ్రామపంచాయతీలో వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ ఆధ్వర్యంలో రైతులకు నానో ఎరువుల వినియోగంపై అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి సైదా నాయక్ రైతులకు నానో ఎరువుల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నానో యూరియా, నానో డీఏపీ ఎరువుల వినియోగం వల్ల కలిగే ప్రయోజనాలను రైతులకు వివరించారు. నానో యూరియా వాడకం ద్వారా భూసారం మెరుగుపడి, పంటలకు అధిక దిగుబడులు లభిస్తాయని, రైతుల పెట్టుబడి ఖర్చులు తగ్గుతాయని తెలిపారు. అదేవిధంగా పంటలకు రోగనిరోధక శక్తి పెరిగి, చీడపీడల ప్రభావం తగ్గే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఇతర రసాయన మందులతో కలిసి నానో యూరియాను స్ప్రే చేయవచ్చని కూడా సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ శ్రీ సూర్య నాయక్ ఏఈవోలు శ్రీ మాలావత్ రమేష్ , శ్రీ షఫీ , మాజీ సర్పంచ్ శ్రీ సైదా నాయక్ , శ్రీ సంద్రాల వెంకన్న , శ్రీ శ్రీనివాస్ శ్రీ మంగ్త నాయక్ శ్రీ లింగయ్య శ్రీ శంకర్ నాయక్ రైతులు పాల్గొన్నారు.

## నిన్ను చంపేస్తాం.. రాజాసింగ్‌కు ఆగంతకుల బెదిరింపు..

హైదరాబాద్, మార్చి 18 నిర్భయవార్త ప్రతినిధి : గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్‌కు ప్రాణహాని తలపెట్టేలా బెదిరింపు లేఖ రావడం భాగ్యనగరంలో తీవ్ర కలకలం రేపుతోంది. గతంలో కూడా ఆయనకు పలుమార్లు అంతర్జాతీయ నంబర్ల నుంచి, సోషల్ మీడియా ద్వారా బెదిరింపులు వచ్చినప్పటికీ, ఈసారి తేదీని (ఈనెల 27) స్పష్టంగా పేర్కొంటూ లేఖ రావడం చర్చనీయాంశంగా మారింది. ఈ ఘటనకు సంబంధించి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

బెదిరింపు లేఖలో ఏం ఉందంటే..

ఈనెల 27వ తేదీలోగా రాజాసింగ్‌ను చంపేస్తామంటూ ఆగంతకులు ఆ లేఖలో హెచ్చరించినట్లు సమాచారం. ఇటీవల ఆయన చేసిన ప్రసంగాలతోనే ఈ బెదిరింపులకు దిగినట్లు తెలుస్తోంది. ఇప్పటికే రాజాసింగ్ చుట్టూ భారీ భద్రత ఉన్నప్పటికీ, ఇలాంటి లేఖలు రావడం ఆయన అనుచరుల్లో తీవ్ర ఆందోళన కలిగిస్తోంది.

# దాతరుపల్లిలో అధునాతన గోదాములు

## దాతరుపల్లి గ్రామంలో ముమ్మరంగా కొనసాగుతున్న గోదాముల నిర్మాణ పనులు

## రూ.22.75 కోట్లు మంజూరు చేసిన ప్రభుత్వం

## ముమ్మరంగా సాగుతున్న నిర్మాణం



యాదగిరిగుట్ట నిర్భయవార్త ప్రతినిది : జిల్లాలో కొంత కాలంగా వరి సాగు పెరుగుతోంది. దాన్యం అత్యధిక స్థాయిలో ఉత్పత్తి అవుతోంది. ఈక్రమంలో ధాన్యాన్ని నిల్వ చేయడం కష్టమవుతోంది. ఈ సమస్యను పరిష్కరించే దిశగా ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా అధునాతన గోదాముల నిర్మాణానికి శ్రీకారం చుట్టింది. ఇందులో భాగంగానే యాదగిరిగుట్ట మండలంలోని దాతరుపల్లిలో గోదాముల నిర్మాణ పనులను చేపట్టింది. ప్రస్తుతం పనులు చురుకుగా కొనసాగుతున్నాయి. పంటల సాగుకు అనుగు ణంగా ధాన్యం నిల్వ చేయడం కూడా ముఖ్యమైన ప్రక్రియే.. దానికి అనుగుణంగా యాదగిరిగుట్ట మండలం దాతరుపల్లి గ్రామంలో ఇంటిగ్రేటెడ్ గోదాములు నిర్మాణం చేట్టాలని ప్రభుత్వం సంకల్పించింది. 20వేల మెట్రిక్ టన్నుల సామర్థ్యంతో అధునాతన గోదాములు నిర్మించడానికి దాతరుపల్లి గ్రామంలో సర్వే నంబర్ 299లో ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం 13 ఎకరాల స్థలాన్ని ఎంపికచేసి, రూ. 22.75 కోట్లు మంజూరు చేసింది. ఈ పనులకు సీఎం రేవంత్‌రెడ్డి 9నెలల క్రితం వర్చువల్‌గా శంకుస్థాపన చేశారు. నిర్మాణ పనులు రెండు సంవత్సరాల్లో పూర్తిచేసి రైతులకు అందుబాటులో తేవాలనే లక్ష్యంతో అధికారులు ఉన్నారు.

పంట ఉత్పత్తుల భద్రత రవాణాకు అనుకూలంగా...


పంట ఉత్పత్తుల భద్రత, రవాణాకు అనుకూలంగా పర్యావరణ హితంగా మాత్రమే కాకుండా డిజిటల్ సాంకేతికతతో పాటుగా సౌర విద్యుత్ ఇంటిగ్రేటెడ్ గోదాములు నిర్మించడానికి శ్రీకారం చుట్టారు. ఈ గోదాముల్లో ధాన్యం నిల్వచేస్తే ధాన్యం తడిసిపోకుండా, తేమశాతం పెరగడం లాంటి సమస్యలతో రైతులుఇబ్బందులు పడాల్సిన అవసరం ఉండదని సంబంధిత అధికారులు చెబుతున్నారు.

పంట ఉత్పత్తులను భద్రపర్చుకునేందుకు అవకాశం దాతరుపల్లి గ్రామంలో నిర్మిస్తున్న అధునాతన గోదాముల్లో రైతులు వ్యవసాయం సాగుచేసి పండించిన పంట ఉత్పత్తులను నెలల పాటుగా పంటలకు ఎలాంటి నష్టం లేకుండా భద్రపర్చుకోవడానికి అవకాశం ఉంది. రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంట దళారులకు విక్రయించి నష్టపోకుండా ధాన్యం భద్రంగా నిల్వ ఉంచుకుని మద్దతు ధర పలికినప్పుడు విక్రయించుకునే అవకాశం ఉంటుందని అధికారులు చెబుతున్నారు. సివిల్ సప్లయ్, ఎఫ్‌సీఐ శాఖలు సైతం తమ ధాన్యాన్ని నిల్వ చేయడానికి అధునాతన గోదాములు ఈ ప్రాంత ప్రజలకు అనేక ప్రయోజనాలే కాకుండా ఎంతో ఉపయోగంగా ఉంటాయి. గోదాములు ప్రారంభం అయితే ఎంతోమంది యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలతో పాటుగా సుమారు 180 మంది హమాలీలు, కూలీలకు జీవనోపాధితో పాటుగా ప్రతీరోజు లారీల రాకపోకలతో ఆ ప్రాంతం ఎంతో అభివృద్ధి చెందుతుందని పలువురు భావిస్తున్నారు. గోదాములు నిర్మాణం అవుతుండడంతో రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

ప్రమాదం జరగకుండా పనులు చేపట్టాలి

దాతరుపల్లిలో గోదాములు నిర్మాణంపై ప్రజలు సంతోషంగా ఉన్నప్పటికీ గోదాముల నిర్మాణం గుట్టల ప్రాంతంలో జరుగు తోంది. ఈ గుట్టలను తొలగించే క్రమంలో బ్లాస్టింగులు చేయాల్సి వస్తోంది. గ్రామంలో రాజరాజేశ్వరి స్వామి ఆలయం, సమీపంలో ప్రభుత్వ పాఠశాల ఉంది. కొన్ని ఇళ్లు ఉన్నాయి. బాస్టింగుల శబ్దాలతో కట్టడాలకు పగుళ్లు ఏర్పడే ప్రమాదం ఉ ంది. దీనిని దృష్టిలో పెట్టుకొని బ్లాస్టింగ్ చేపట్టే సమయంలో సంబంధిత కాంట్రాక్టర్ ప్రమాదాలు జరుగుకుండా చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు. ఇదిలా ఉండగా అత్యాధునిక ప్రమాణాలతో గోదాములను నిర్మిస్తామని కాంట్రాక్టర్ నరేందర్ తెలిపారు. గిడ్డంగుల శాఖ నియమ, నిబంధనలకు అనుగుణంగా నిర్మాణ పనులను రెండు సంవత్సరాల్లో పూర్తి చేస్తామని తెలిపారు.

# యూట్యూబర్ వైష్ణవి హత్య కేసులో కీలక మలుపు...




జగిత్యాల జిల్లా, నిర్భయవార్త ప్రతినిధి : జగిత్యాల జిల్లాలో సంచలనం సృష్టించిన యూట్యూబర్ వైష్ణవి హత్య కేసులో తాజా పరిణామాలు దిగ్భ్రాంతిని కలిగిస్తున్నాయి. సామాజిక మాధ్యమాల్లో చురుగ్గా ఉంటూ అందరినీ అలరించిన ఓ యువతి, అదనపు కట్నం వేధింపులకు బలి కావడం అత్యంత విచారకరం. ఈ కేసులో పోలీసులు వేగంగా స్పందించి నిందితుడిని పట్టుకున్నారు.

రిమాండ్‌కు తరలింపు..

నిందితుడు హరిబాబు, వైష్ణవిని అదనపు కట్నం కోసమే హత్య చేసినట్లు పోలీసుల విచారణలో అంగీకరించాడు. నిందితుడిని అరెస్ట్ చేసిన పోలీసులు, కోర్టులో హాజరుపరిచి రిమాండ్‌కు తరలించారు.

కుటుంబ సభ్యులపై దర్యాప్తు..

ఈ హత్య కేవలం హరిబాబు ఒక్కడే చేశాడా..? లేదా కుటుంబ సభ్యుల ప్రోద్బలం ఏమైనా ఉందా? అనే కోణంలో పోలీసులు సమగ్రంగా విచారిస్తున్నారు. ఘటనా స్థలంలో లభించిన క్లూస్, ఫోరెన్సిక్ ఆధారాలు ఈ కేసులో నిందితుడికి శిక్ష పడటంలో కీలక పాత్ర పోషించనున్నాయి. వరకట్న వేధింపులు లాంటి కేసుల్లో నిందితులకు కఠినమైన శిక్ష పడితేనే, భవిష్యత్తులో ఇటువంటి అకృత్యాలను అరికట్టేఅవకాశంఉంటుందని పలువురు చెబుతున్నారు.

ఆడియో కాల్ లీక్..

యూట్యూబర్ వైష్ణవి హత్య కేసులో మరో కీలక మలుపు చోటుచేసుకుంది. ఈ కేసులో సంచలన ఆడియో కాల్ లీక్ అయింది. అందులో వైష్ణవి హత్యకు ముందు ఆమె అత్తతో మాట్లాడినట్లు తెలుస్తోంది. బెడ్‌రూమ్‌లో ఉంగరం దొంగిలించారని నిందమోపుతూ హరిబాబు తల్లి అభ్యంతరకంగా మాట్లాడినట్లు రికార్డింగ్‌లో ఉంది. తల్లితో ఫోన్ మాట్లాడినప్పుడు వైష్ణవితోనే హరిబాబు ఉన్నారు. ఉంగరం పేరుతో నాటకాలు ఆడవద్దని తన తల్లిని హరిబాబు హెచ్చరించారని సమాచారం.

# హైదరాబాద్‌లో తమ్ముడి రాక్షసత్వం..



హైదరాబాద్, మార్చి 18 నిర్భయవార్త ప్రతినిధి : అబ్దుల్లాపూర్‌మెట్ సమీపంలోని బాటాసింగారంలో వెలుగుచూసిన ఈ ఘటన అత్యంత అమానుషం. సొంత అక్కను తమ్ముడే అంతమొందించి, మృతదేహాన్ని ముక్కలుగా చేసి చెరువులో పడేయడం తీవ్ర కలకలం రేపింది. ఈ ఘటనకు సంబంధించి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

పోలీసుల దర్యాప్తు..

పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. బాధితురాలు నీలా, తన భర్త మరణించిన తర్వాత ఒంటరిగా ఉంటోంది. అయితే, ఆమె ప్రవర్తన సరిగా లేదని తమ్ముడు పప్పు రామ్ అనుమానం పెంచుకున్నాడు. అక్క తన తీరు మార్చుకోవాలని హెచ్చరించినా వినలేదనే కోపం పెంచుకున్నాడు. ఈ క్రమంలో ఆమెను దారుణంగా హతమార్చాడు. సాక్ష్యాలను మాయం చేసేందుకు మృతదేహాన్ని రెండు ముక్కలుగా నరికి, స్థానిక మజీదుర్ చెరువులో పడేశాడు. ఈ నేరాన్ని కప్పిపుచ్చుకోవడానికి, గత నెల 28వ తేదీన ఆమె కిరాణా దుకాణానికి వెళ్లి తిరిగి రాలేదంటూ అతనే స్వయంగా పోలీసులకు ఫిర్యాదు చేసి 'మిస్సింగ్' డ్రామా ఆడాడు.

మిస్సింగ్ కేసు నుంచి హత్య వరకు..

తొలుత మిస్సింగ్ కేసుగా నమోదు చేసిన పోలీసులు, నీలా ఫోన్ కాల్ డేటా, ఆమె చివరిగా ఎవరితో ఉందనే విషయాలను సేకరించారు. ఫిర్యాదు చేసిన తమ్ముడు పప్పు రామ్ మాటల్లో పొంతన లేకపోవడాన్ని పోలీసులు గమనించారు. తమదైన శైలిలో పోలీసులు విచారించడంతో అసలు నిజం బయటపడింది. నిందితుడు ఇచ్చిన సమాచారం మేరకు చెరువులో పడేసిన మృతదేహాల భాగాలను పోలీసులు వెలికితీసే ప్రయత్నం చేస్తున్నారు.

# రైతన్న మీకోసం కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా వ్యవసాయ అధికారి యమ్. సుబ్రహ్మణ్యేశ్వర రావు

**ఆయా గ్రామాల్లో ఉన్న రైతులకు వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకే రైతన్న మీకోసం కార్యక్రమం.**

**రైతులకు సాగులో అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తాం జెడిఏ యమ్. సుబ్రహ్మణ్యేశ్వర రావు**





ముద్దనూరు మార్చి 18 నిర్భయవార్త ప్రతినిధి : కడపజిల్లా ముద్దనూరు మండలం లోని మంగపట్నం గ్రామంలో రైతన్న మీ కోసం కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి యమ్ సుబ్రహ్మణ్యేశ్వర రావు మరియు ఎడిఏ కె రామమోహన్ రెడ్డి పాల్గొన్నట్లు మండల వ్యవసాయ అధికారి మారెడ్డి వెంకట క్రిష్ణారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి సుబ్రహ్మణ్యేశ్వర రావు మాట్లాడుతూ.... వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకే రైతన్నా మీకోసం వారోత్సవాలు 6 రోజుల పాటు నిర్వహిస్తున్నామని తెలిపారు. పొలం కలిగి ఉన్న ప్రతి రైతు, రైతు రిజిస్ట్రేషన్ చేయించుకొని విశిష్ట సంఖ్య గుర్తింపు పొంది ఐడి పొందాలి అన్నారు.అలాగే రైతులు వ్యవసాయ శాఖ ద్వార అమలుచేసే ప్రతి పథకం గురించి రైతులు అవగాహన పొంది లబ్ధి పొందాలి అన్నారు.యుద్ధ ప్రభావం వ్యవసాయ రంగం లో కీలక ప్రభావం చూపుతోంది అన్నారు.అందుకు తగ్గట్లు ప్రత్యమ్నాయ మార్గాలను ఎంపిక చేసుకోవాలి అన్నారు. ఎలినినో ప్రభావం వలన రానున్న రోజుల్లో వర్షాలు సకాలంలో పడక పంటల సాగుపైన ప్రభావం పడుతోంది అన్నారు.అందుకు తగ్గట్లు ప్రత్యామ్నాయ పంటల పైపు మొగ్గు చూపాలి అన్నారు.పియం డీఎస్ పద్ధతులను అనుసరించి తొలకరి వర్షాల కంటే ముందు భూమిలో విత్తనాలుచల్లుకొని తదుపరి మొలక ఎత్తి,ఏపుగా పెరిగిన అనంతరం పూత దశలో భూమిలో కలియ దున్నినట్లయితే భూమి సారవంతము అవుతుంది అన్నారు.తదుపరి పంటలు దిగుబడులు గణనీయంగా పెగుతాయని తెలిపారు. అనంతరం కార్యక్రమంలో పకృతి వ్యవసాయ విభాగపు జిల్లా మేనేజర్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ.. ప్రతి రైతు తన కున్న పొలములో కొద్దీ విస్తీర్ణంలో సహజ సిద్ధ పద్ధతుల ద్వారా పంటలు సాగుచేసుకుంటే మంచి ఆదాయం వస్తుంది అన్నారు. ప్రతి రైతు పకృతి వ్యవసాయం పైన అవగాహన పొంది సేంద్రియ ఉత్పత్తులు పండించాలి అన్నారు.అనంతరం మండల వ్యవసాయ అధికారి మారెడ్డి వెంకట క్రిష్ణారెడ్డి మాట్లాడుతూ.. రైతన్న మీకోసం కార్యక్రమంలో 5 పంచ సూత్రాల గురించి రైతులకు అవగాహన కల్పించారు. ప్రతి రైతు నీటిని పొదుపుగా భద్రతగా వాడుకోవాలి అన్నారు.డిమాండు ఆధారిత పంటలను సాగు చేయాలి అన్నారు.అగ్రిటెక్ పద్ధతులను అనుసరించాలి అన్నారు.మొదలగు అంశాల గురించి రైతులకు వివరించారు. తదుపరి ఈకార్యక్రమంలో పకృతి వ్యవసాయ ఇన్పుట్స్ ను పరిశీలించి సిబ్బందిని అడిగి వివరాలు తెలుసుకున్నారు. అనంతరం రైతులతోకలసి ఇంటిఇంటికి వెళ్లి రైతన్న లతో మాట్లాడుతూ.. అన్నదాత సుఖీ భవ,పియం కిసాన్ పథకాల ద్వారా లబ్ది పొందారా లేదా అని అడిగి తెలుసుకున్నారు. తదుపరి రైతు వెంకటేశ్వర్ రెడ్డి పియం డీఎస్ పద్ధతిలో విత్తనం సాగు చేసే విధానాన్ని పరిశీలించారు. అనంతరం కొత్తపల్లి గ్రామ పరిధిలో ఉన్న జీవ వనరుల ఉత్పత్తి కేంద్రాన్ని సందర్శించి పలు రకాల కషాయాలు తయారు చేసే విధానం గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పశు సంవర్ధక అధికారిణి డాక్టర్ భారతి, గ్రామ ఉద్యాన సహాయకురాలు శిరీష,వి ఆర్ ఓ శివప్రసాద్, మార్కెటింగ్ శాఖ సిబ్బంది మనోజ్ మరియు పకృతి వ్యవసాయ సిబ్బంది,బీ ఆర్ సి సెంటర్ నిర్వాహకుడు ద్వారకానాథ్ రెడ్డి మరియు గ్రామ నాయకులు మరియు గ్రామ రైతులు పాల్గొన్నారు.

# చరిత్రను కాపాడే నాయకత్వం... ప్రజల కోసం ఢిల్లీకి

**నగరి కోసం నిరంతర పోరాటం...**

**కేంద్ర మంత్రిని కలిసిన మాజీ మంత్రి రోజా**





నగరి మార్చి 18 నిర్భయవార్త ప్రతినిధి : నగరి నియోజకవర్గ ప్రజలు అధికారంలో లేకపోయినా రెండుసార్లు ఎమ్మెల్యేగా గెలిపించిన విశ్వాసానికి కృతజ్ఞతగా, ప్రజల సమస్యలను పరిష్కరించాలనే సంకల్పంతో మాజీ మంత్రి ఆర్కే రోజా ఈరోజు ఢిల్లీలో కేంద్ర రవాణా శాఖ మంత్రి నితిన్ ఘట్కేరి ని మర్యాదపూర్వకంగా కలిసి నగరి ప్రాంతానికి సంబంధించిన పలు కీలక సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. జాతీయ రహదారి విస్తరణలో భాగంగా తొలగించబడుతున్న 200 సంవత్సరాల ప్రాచీన ఆలయం విషయాన్ని ప్రాధాన్యంగా ప్రస్తావిస్తూ, అది నగరి చరిత్ర, సంప్రదాయం, భక్తి విశ్వాసాలకు ప్రతీకగా నిలిచిందని తెలియజేసి, దాని చారిత్రక ప్రాముఖ్యతను కాపాడే విధంగా ప్రత్యామ్నాయ చర్యలు తీసుకోవాలని మంత్రి ని కోరారు. అదేవిధంగా కొండ చుట్టూ మండపం ఏర్పాటు, నగరిలో పెరుగుతున్న రాకపోకలను దృష్టిలో ఉంచుకుని ఫ్లైఓవర్ నిర్మాణం అవసరం, పుత్తూరు ప్రాంతంలో జాతీయ రహదారి పనులు నెమ్మదిగా సాగడం, సరైన భద్రతా చర్యలు లేకపోవడం వల్ల జరుగుతున్న ప్రమాదాలు వంటి అంశాలను సమగ్రంగా వివరించారు. ప్రజల ప్రాణ భద్రత దృష్ట్యా ఈ సమస్యలను అత్యవసరంగా పరిగణించి తక్షణమే పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి మార్గదర్శకత్వం, ఎంపీల సహకారంతో కేంద్ర స్థాయిలో నగరి సమస్యలను ప్రస్తావిస్తూ ప్రజల కోసం నిరంతరం కృషి చేస్తున్న రోజా సేవాభావాన్ని స్థానిక ప్రజలు అభినందిస్తున్నారు. ప్రజలే తన బలం -- ప్రజలే తన ఊపిరి అనే నిబద్ధతతో పనిచేస్తున్న రోజా నగరి అభివృద్ధి కోసం నిరంతరం పోరాడుతున్నారు.ఇలాంటి నాయకురాలు దొరకడం నగరి ప్రజలు చేసుకున్న పూర్వ పుణ్యమని ప్రజలు భావిస్తున్నారు.

# డ్రగ్స్,గంజాయి వాటి పై ఐక్యంగా ఉద్యమిద్దాం..

**యువతను చెడగొట్టే మాదకద్రవ్యాలు డ్రగ్స్,గంజాయి వాటి పై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలి**







కడప మార్చి 18 నిర్భయవార్త ప్రతినిధి : డ్రగ్స్ మరియు గంజాయి వంటి మత్తుపదార్థాలు నివారించాలని కోరుతూ డివైఎఫ్ఐ కడప జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జనచైతన్యపుజాత 17, 18 రెండు రోజులు పాటు బద్వేలులో ప్రారం భమైన జీపు జాత బుధవారం సాయంత్రం కడప పాత బస్టాండ్ కు చేరుకుని ముగింపుకు జరిగింది. ఈ కార్యక్రమానికి డాక్టర్ ఓబుల్ రెడ్డి సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి మనోహర్ జన విజ్ఞాన వేదిక రాష్ట్ర నాయకులు రాహుల్ యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి లక్ష్మీరాజా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అన్వేష్ సిఐటియు నాయ కులు రామ్మోహన్ జాతీయ బృందానికి స్వాగతం పలికారు. వైయస్సార్సీపి విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షులు సాయి దత్త డివైఎఫ్ఐ జాత బృందానికి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ....రాష్ట్ర ప్రభుత్వం గంజాయి మాఫియాను అరికట్టాలని వీటి పైన కఠిన చర్యలు తీసుకోవాల్సి న బాధ్యత ఎంతైనా ఉందన్నారు. డ్రగ్స్ మరియు గంజాయి మాఫియా తన రావాల కోసం వ్యాపారం విస్తరించడం కోసం గ్రామీణ ప్రాంతాలకు ముఖ్యంగా పాఠశాలల కళాశాలలో ఎంచుకొని చాక్లెట్లు బిస్కెట్ల రూపంలో విద్యార్థులను యువతను మత్తుపదార్థాలకు బానిసలుగా చేస్తున్నారన్నారు. అంతేకాకుండా యువత డ్రగ్స్ గంజాయి కి బానిసై విచక్షణ కోల్పోయి సమాజంలో అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడుతూ మహిళలు చిన్నారుల పైన దాడులు అత్యాచారాలకు పాల్పడుతున్నారన్నా రు. సమాజానికి ఉపయోగపడాల్సిన యువత మత్తుకు బానిసై జీవితాలను బుద్ధి చేసుకుంటున్నా రు అన్నారు. కావున డ్రగ్స్ గంజాయి మాఫియాను తరిమి కొట్టాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని అందరం కలిసి ఐక్యంగా పోరాడి ఈ డ్రగ్స్ గంజా యి తరిమి కొడదామని పిలుపొందించారు. డివైఎఫ్ ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ముడియం వీరనాల శివకుమార్ మాట్లాడుతూ.... డ్రగ్స్ గంజాయి అరికట్టాలని జనచైతన్య జీపు జాత పేరుతో రెండు రోజులు పాటు ఆరు నియోజకవర్గ కేంద్రాలు 20 మండలాలు 400 కిలోమీటర్లు జిల్లా వ్యాప్తంగా జీపు జాత కొనసాగి బద్వేల్ లో ప్రారంభమైన జాత కడపలో ముగించిందని ఈ జాతకు జిల్లా వ్యాప్తంగా ప్రతి ఒక్కరు జాతీయ బృందానికి సహకరించారని సహకరించిన ప్రతి ఒక్కరికి డివైఎఫ్ఐ కడప జిల్లా కమిటీ తరఫున ధన్యవాదాలు తెలియజేస్తున్నా మన్నారు. రాబోవు రోజుల్లో డ్రగ్స్ సొంతం డివైఎఫ్ఐ పంతం అనే నినాదంతో ముందుకు సాగుతామని ఈ పోరాటంలో విద్యార్థులు యువకులు మేధావులు అందరూ కలిసి రావాలని పిలుపునిచ్చారు. అంతేకాకుండా యువత ఉద్యోగ ఉపాధి అవకాశాలు లేకనే డ్రగ్స్ గంజాయి వంటి మత్తు పదార్థాలకు బానిసలు అవుతున్నారని వీటిని నివారించాలంటే ఉద్యోగ ఉపాధి పరిశ్రమలు తేవాలని వాటికి కడప జిల్లాలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు ఏకైక మార్గమని ప్రభుత్వ మా దేశంగా ఆలోచించి కడప జిల్లాలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటుకు చొరవ చూపాలని డివైఎఫ్ఐ గా డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు గండిసునిల్ కుమార్ జిల్లా కమిటీ సభ్యులు విజయ్ కెవిపిఎస్ జిల్లా నాయకులు రఘు ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

# చింతపల్లి మండలం పంచాయతీ కార్యదర్శుల ఫోరం ఎన్నికలు



చింతపల్లి నిర్భయవార్త ప్రతినిధి :చింతపల్లి ఎంపీడీవో సి. సూజాత అధ్యక్షతన బుధవారం పంచాయతీ కార్యదర్శుల ఫోరం ఎన్నికలు జరిగాయి.తేది: 18-03-2026 మధ్యాహ్నం 3:40 గంటలకు పంచాయతీ కార్యదర్శుల ఫోరం ఎన్నికలు నిర్వహించి ఎన్నుకోవడం జరిగింది. ఈ సమావేశానికి ఎంపీ ఓ. హిందుజా గౌరవ సలహదారుగా హాజరయ్యారు.

1. ఎస్ .మురళ్ళీ మోహన్ – అధ్యక్షులు, ప.కా. చింతపల్లి,
2. ఆర్. హరిక్రిష్ట – ప్రధాన కార్యదర్శి గొల్లపల్లి,
3. –ఎ. మాలతి – ఉపాధ్యక్షులు ప.కా. నెల్వలపల్లి,
4. వి.క్రిష్ణయ్య – ఉపాధ్యక్షులు ప .కా. ఉప్పరపల్లి,
5. నాగేంద్ర – కోశాధికారి ప.కా. తక్కెళ్ళపల్లి. ఈ రకంగా ఎన్నుకోబడ్డారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# దొంగే దొంగ దొంగ అన్న సామెతగా శ్రీనివాసులు, సుబ్బరాజేశ్వరరావు మీడియా సమావేశం..

## భూ కబ్జాదారులును జైలుకు పంపాలి: వ్యవసాయ కార్మిక సంఘం డిమాండ్

కాశినాయన మార్చి 18 నిర్భయవార్త ప్రతినిధి : కడపజిల్లా కాశినాయనాయన మండలం భూ కబ్జాదారులైన బసన్న పల్లె గ్రామానికి చెందిన శ్రీనివాసులు దొంగే దొంగ దొంగ అన్న సామెతగా మీడియా సమావేశం నిర్వహించటం హాస్యాస్పదంగా ఉందని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు శివకుమార్, వి. అన్వేష్ అన్నారు. బుధవారం ఉదయం కడప వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు జి. శివకుమార్, వి. అన్వేష్ మాట్లాడుతూ.... కాశినాయన మండల పరిధిలో అక్కింగుండ్ల సావిశెట్టిపల్లె కత్తెరగండ్ల ఇటుకలపాడు రెవెన్యూ గ్రామాలలో బసన్న పల్లె గ్రామానికి చెందిన శ్రీనివాసులు దాదాపు 300 ఎకరాలు ప్రభుత్వ భూములు ఇనాం మాన్యం భూములు బోగస్ ఎక్స్ మిలటరీ పట్టాలు దొంగ పాసుబుక్కులు ఆన్లైన్లో చేయించుకొని బినామీ పేర్లతో దౌర్జన్యంగా సాగు చేస్తున్నాడు.దళితులపై భౌతిక దాడులు చేసి కేసులు నమోదు చేయించిన వారికి పోలీసులు రక్షణ కల్పించాలా ఇటుకలపాడు గ్రామం కబ్జాదారుడు సుభ రాజేశ్వరరావు వీఆర్వో వేణుగోపాల్ కలిసి ప్రభుత్వ భూములుకు దొంగ పట్టాలు అడంగళ్లు తప్పుడు రికార్డులు సృష్టించి బద్వేలు సబ్ రిజిస్టర్ కార్యాలయంలో యనమల రాములు ఆమె పేరుతో రిజిస్ట్రేషన్ చేయించారు. వారు బుధవారం పోరుమామిళ్లలోవిలేకరుల సమావేశం పెట్టి అధికారులను ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారన్నారు. బసన్న పల్లె గ్రామానికి చెందిన శ్రీనివాసులు కొండరాజు పల్లి చెరువును ఆక్రమించి సాగు చేస్తే ప్రస్తుత ఆర్డిఓ చంద్ర మోహన్ బోర్లు సీజ్ చేసి కరెంట్ కట్ చేయడం జరిగింది. ఇటువంటివారు మీడియా దృష్టికి వస్తున్నారంటే రెవెన్యూ యంత్రాంగం ల్యాండ్ గ్రాఫింగ్ కేసులు నమోదు చేయకుండా వదిలి పెట్టడం వల్లనే బరితెగించారు అన్నారు.ఇటుకలపాడు గ్రామానికి చెందిన గంజికుంట సుభరాజేశ్వరరావు, యనమల రాములు ఆమె ప్రకాశం జిల్లా సియాస్ పురం మండలానికి చెందినది. కానీ ఇటుకలపాడు గ్రామంలో నివాసం ఉన్నదని తప్పుడు మాటలు మాట్లాడుతున్నారని వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు యనమల రాములు ఆమె ఇటుకలపాడు గ్రామా నివాసి కాదు అని ఆధారాలతో సహా నిరూపిస్తామన్నారు. సుబ్బరాజేశ్వరరావు విఆర్ఓ వేణుగోపాల్ 2019 ఇంచార్జి తాసిల్దార్ సుధీర్ కుమ్మక్కై సర్వే నెంబర్ 458 ప్రభుత్వ భూమికి తప్పుడు పద్ధతిలో రికార్డులు సృష్టించి సుభరాజేశ్వరరావు ప్రభుత్వ భూమి 18 ఎకరాలు 40 సెంట్లు స్వాధీనం చేసుకున్నారు అన్నారు.



## బాపట్ల జిల్లా ఎస్పీ చేతుల మీదుగా ఉగాది నూతన డైరీ ఆవిష్కరణ



బాపట్ల, మార్చి 18 నిర్భయవార్త ప్రతినిధి : తెలుగు నూతన సంవత్సరాది ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని, 'ఆంధ్రరేఖ' పత్రిక రూపొందించిన నూతన డైరీని బాపట్ల జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్ ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డైరీని ఆవిష్కరించిన అనంతరం ఎస్పీ మాట్లాడుతూ ఆంధ్రరేఖ పత్రిక యాజమాన్యానికి, సిబ్బందికి, పాఠకులకు, బాపట్ల జిల్లా ప్రజలందరికీ క్రోధి నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు తెలియజేశారు. సమాజంలో వాస్తవాలను ప్రజలకు చేరవేయడంలో పత్రికల పాత్ర ఎంతో కీలకమని, ఆంధ్రరేఖ పత్రిక పక్షపాతం లేకుండా వార్తలను అందిస్తూ ప్రజల మన్ననలు పొందాలని ఆకాంక్షించారు. పత్రికా రంగంలో ఎదురయ్యే సవాళ్లను అధిగమిస్తూ, ఆంధ్రరేఖ దినదినాభివృద్ధి చెందాలని, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని జిల్లా ఎస్పీ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రరేఖ పత్రిక ప్రతినిధులు ఇతర సిబ్బంది పాల్గొన్నారు. జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్ తమ విలువైన సమయాన్ని కేటాయించి డైరీని ఆవిష్కరించినందుకు పత్రికా యాజమాన్యం ఆయనకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసింది.

# గ్యాస్ కొరతతో మధిరలో హోటళ్లకు తాళాలు

**కట్టెల పొయ్యిపై వంట చేస్తున్న హోటల్స్**
**జీవనోపాధి కోల్పోతున్న కార్మికులు**
**మరి కొన్ని రోజులు ఇలాగే కొనసాగితే ఆర్థిక రంగం కుదేలు**

మధిర రూరల్ మార్చి 18 నిర్భయవార్త ప్రతినిధి : మున్సిపాలిటీ పరిధిలో కమర్షియల్ గ్యాస్ కొరత తీవ్రంగా మారడంతో అనేక రెస్టారెంట్లు, హోటళ్లు మూతపడే పరిస్థితి ఏర్పడింది. ఇప్పటికే కొన్ని హోటల్స్, ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు మూతపడగా, మరికొన్ని హోటల్స్ కట్టెల పొయ్యి మీద వంటచేసి ప్రజలకు ఆహార పదార్థాలు అందిస్తున్నారు. గ్యాస్ సరఫరా నిలిచిపోవడంతో వంట కార్యకలాపాలు నిలిచిపోవడం, ఫలితంగా వందలాది కార్మికులు ఉపాధి కోల్పోతున్న దుస్థితి నెలకొంది. దేశవ్యాప్తంగా నెలకొన్న ఎల్పీజీ సంక్షోభం ప్రభావం ఇప్పుడు చిన్న పట్టణాలపై కూడా పడుతోంది. ముఖ్యంగా గల్ఫ్ దేశాల నుంచి సరఫరా అంతరాయం కారణంగా కమర్షియల్ గ్యాస్ అందుబాటులో లేకపోవడం ఈ పరిస్థితికి ప్రధాన కారణంగా తెలుస్తోంది. దేశంలో కమర్షియల్ గ్యాస్ సరఫరా లో ఎటువంటి ఇబ్బందులు లేవని ప్రభుత్వాలు చెబుతున్నా, క్షేత్రస్థాయిలో మాత్రం కమర్షియల్ గ్యాస్ దొరక్క రెస్టారెంట్లు, ప్రైవేట్ హాస్టల్స్, హోటల్స్, ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు, పానీ పూరిబండ్లు, మూతపడుతున్నాయి. మధిరలో చిన్న పెద్ద హోటళ్లు కలిపి దాదాపు 50 వరకు ఉంటాయి. వీటి ద్వారా దాదాపు ప్రతిరోజు సుమారు 250 మంది కార్మికులకు ఉపాధి లభిస్తుంది. వివిధ ప్రాంతాల నుండి వివిధ పనులపై మధిరకి వస్తున్న ప్రజలకి అల్పాహారం, భోజనం అందించేందు కు కమర్షియల్ గ్యాస్ లేకపోవడంతో కొన్ని హోటళ్లు కట్టెలపై వంట చేస్తూ పరిమిత మెనూతో ఆహార పదార్థాలు అందిస్తున్నారు. కమర్షియల్ గ్యాస్ కొరతతో హోటళ్లు మూతపడటంతో వంటమనుషులు, సర్వర్లు, క్లీనర్లు, డెలివరీ బాయ్స్ వంటి అనేక మంది రోజువారీ ఆదాయం కోల్పోతున్నారు. గ్యాస్ దొరకకపోవడంతో హోటళ్లలో వంట సమయాలు తగ్గించాల్సి వస్తోందని హోటల్ యజమానులు చెబుతున్నారు. ఎక్కువ గ్యాస్ వినియోగించే ఐటెమ్స్ కూడా తీసివేస్తున్నారు. దీని వల్ల రోజువారీ ఆదాయం భారీగా పడిపోతోందని చిరు వ్యాపారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అంతేకాకుండా గ్యాస్ దొరకపోవడం మరికొన్ని నిత్యవసరం ధరలు పెరగటం తో తక్కువ ధరకే అల్పాహారం అందించడం వలన హోటళ్లు 50 శాతం వరకు నష్టాలు చవిచూస్తున్నాయి. గ్యాస్ లేకపోతే హోటల్ నడపడం అసాధ్యం అని వ్యాపారులు చెబుతున్నారు. ఇంకో రెండు మూడు రోజులు ఇలానే ఉంటే పూర్తిగా మూసేయాల్సిందే అని మధిర హోటల్ యజమానులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వెంటనే ప్రభుత్వం జోక్యం చేసుకుని కమర్షియల్ గ్యాస్ సరఫరా పునరుద్ధరించాలని, చిన్న హోటళ్లకు ప్రత్యేక కోటా ఇచ్చి కార్మికులకు కార్మిక కుటుంబాలు రోడ్డున పడకుండా ఆదుకోవాలని కార్మిక సంఘాలు డిమాండ్ చేస్తున్నారు. కమర్షియల్ గ్యాస్ కొరత కొనసాగితే మధిరలో హోటల్ రంగం పూర్తిగా కుదేలయ్యే ప్రమాదం ఉంది. ఇది కేవలం వ్యాపారాల సమస్య కాకుండా, వందల కుటుంబాల జీవనాధారంపై ప్రభావం చూపుతున్న సామాజిక సమస్యగా మారనుందని పలువురు మేధావులు అభిప్రాయపడుతున్నారు. పది కుటుంబాలకు జీవనోపాధి కల్పిస్తున్నా పలువురు హోటల్ యజమానులు మధిరలో అనేక సంవత్సరాలుగా అతి తక్కువ ధరకు నాణ్యమైన ఆహారాన్ని అందిస్తూ, ప్రజల ఆదరాభిమానాలు పొందాను. హనీ టిఫిన్స్ లో




ప్రతిరోజు 10 మంది కార్మికులు పనిచేస్తూ ఉపాధి పొందుతున్నారు. కమర్షియల్ గ్యాస్ సరఫరా లేకపోవడం వల్ల హోటల్స్ మూతపడే అవకాశం ఉంది. దీనివల్ల కార్మిక కుటుంబాలు రోడ్డున పడే అవకాశం ఉంది. ప్రభుత్వం వీటన్నిటిని దృష్టిలో పెట్టుకొని ఆహార పదార్థాల అందించే హోటల్స్ ను అత్యవసర రంగంగా గుర్తించి ప్రత్యేక కోటగా కమర్షియల్ గ్యాస్ సిలిండర్లు అందించాలి. ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాం వంట మాస్టర్ మధిర హోటల్ రంగంలో పనిచేస్తూ సీనియర్ కార్మికుడు గా ఉన్నాను. కమర్షియల్ గ్యాస్ కొరతతో నేను పనిచేసే హోటల్ గత వారం రోజుల నుండి మూతపడింది. దీనివల్ల నాకు రోజు వారి వచ్చే ఉపాధి కోల్పోయాను. దీంతో అద్దెలు, డ్వాక్రా, చెల్లించలేక కుటుంబ పోషణ భారంగా మారింది. ప్రభుత్వం కార్మికులను దృష్టిలో పెట్టుకొని హోటల్స్ కి కమర్షియల్ గ్యాస్ అందించాలి.

## క్రిస్టియన్ కాలనీ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల దుస్థితి

**చెరువును తలపిస్తున్న పాఠశాల ప్రాంగణం**



షాద్ నగర్ నిర్భయవార్త ప్రతినిధి : మంగళవారం రాత్రి కురిసిన భారీ వర్షానికి షాద్ నగర్ పట్టణంలోని క్రిస్టియన్ కాలనీ ప్రభుత్వ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఆవరణమంత చెరువులా మారింది. పాఠశాలలో విద్యార్థులు తిరగడానికి కూడా వీలు లేకుండా పరిస్థితి తయారయింది. చినుకు పడితే చిత్తడే అన్నట్టు పాఠశాల ప్రాంగణంలో వర్షం నీరు చేరడంతో కుంటను మైమరపిస్తుంది. ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సదుపాయాలు, అదేవిధంగా పరిసరాలు, పరిశుద్ధంగా ఉంటేనే విద్యార్థులు ఆకర్షితులు అవుతారు. వర్షం పడితే పాఠశాలలు చెరువును తలపిస్తుంటే పరిస్థితి మరోలా ఉంటుంది. ఉన్నతాధికారులు ఇలాంటి పాఠశాలల పట్ల ప్రత్యేక చర్యలు తీసుకునే విధంగా చొరవ చూపాలి. అదే సమయంలో విద్యార్థులకు ఎలాంటి ప్రమాదాలు జరగకుండా కూడా చూసుకోవాలి. పాఠశాలలో నీరు చెరితే దీని ద్వారా దోమలు, ఈగలు ఇతర పురుగులు క్రిమి కీటకాలతో పాటు విష సర్పాలు వచ్చే ఆస్కారం ఉంది.

## ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం



మధిర రూరల్ మార్చి 18 నిర్భయవార్త ప్రతినిధి : మండలం పరిధిలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా మంగళవారం నాడు జాలిముడి గ్రామంలో గ్రామ సర్పంచ్ శీలం కోటేశ్వరి పర్యవేక్షణలో విద్యుత్ లైన్ల కింద ఉన్న చెట్ల కొమ్మలను తొలగించి రోడ్లు ఇరువైపులా ఉన్న చెత్తను కంప చెట్లను తొలగించడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్లు పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీవిద్య పార్థివ దేహానికి ఘన నివాళులర్పించిన మధిర స్విమ్మర్స్

మధిర రూరల్ మార్చి 18 నిర్భయవార్త ప్రతినిధి : ఎర్రుపాలెం మండలంలో బనగాళ్లపాడు గ్రామంలో వరంగల్ కేయూ యూనివర్సిటీలో ఎమ్మెస్సీ కెమిస్ట్రీ సెకండ్ ఇయర్ చదువుతున్న శ్రీవిద్యాని తోటి విద్యార్థుల వేధింపుల వల్ల ఆత్మహత్య చేసుకున్న శ్రీవిద్య పార్థివదేహానికి స్వగృహం బనగండ్లపాడులో మంగళవారం నాడు మధిర స్విమ్మింగ్ అసోసియేషన్ అధ్యక్షులు జంగా నరసింహారెడ్డి మరియు స్విమ్మింగ్ సభ్యులు పూలమాల వేసి ఘన నివాళి అర్పించినారు అనంతరం వారి తల్లిదండ్రులు కృష్ణ బాబు స్విమ్మర్ అంజలి ని ధైర్యముగా ఉండమని కోరారు ఈ కార్యక్రమములో చల్లా సత్యనారాయణ ఊట్కూరు భాస్కరరావు గండూరి రాంబాబు జిల్లేపల్లి ప్రసాదు అంబర్పేట రామారావు తదితరులు వారి ప్రగాఢ సానుభూతిని తెలిపారు



## ఘనంగా మల్లాది వాసు సవిత వివాహ వార్షికోత్సవ వేడుకలు మరియు మల్లాది వాసు జన్మదిన వేడుకలు



మధిర రూరల్ మార్చి 18 నిర్భయవార్త ప్రతినిధి ; మున్సిపాలిటీ పరిధిలో జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ కౌన్సిలర్లు మల్లాది వాసు సవిత దంపతుల వివాహ వార్షికోత్సవ వేడుకను మల్లాది వాసు జన్మదిన వేడుకలను మధిర మున్నూరు కాపు నియోజకవర్గ అధ్యక్షులు ఆళ్ళ కృష్ణ ఆధ్వర్యంలో ముందుగా దంపతులు ఇరువురికి పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలియజేస్తూ ప్రముఖ వ్యాపారవేత్త ప్రజా నాయకుడు అందరికీ సన్నిహితంగా అందరివాడిగా కలివిడిగా ఉన్నటువంటి వ్యక్తి మల్లాది వాసుకి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ మధిర నియోజకవర్గ మున్నూరు కాపు నాయకులు అధిక సంఖ్యలో ఈ కార్యక్రమానికి హాజరై మల్లాది వాసు సవిత దంపతులకు శాలువా కప్పి ఘనంగా సన్మానించి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమానికి మున్నూరు కాపు నాయకులు నియోజకవర్గ అధ్యక్షులు ఆళ్ళ కృష్ణ ,మండల అధ్యక్షుడు నీలం వెంకటేశ్వర్లు, మండల కార్యదర్శి పసుపులేటి నాగేంద్ర శ్రీనివాసరావు ,మధిర టౌన్ సెక్రెటరీ దేవిశెట్టి కృష్ణ, గుర్రం సురేష్, వీరంశెట్టి సీతారాములు, లింగమల్ల ప్రసాద్ ,రామిశెట్టి శ్రీనివాసరావు, గూడెల్లి నాగరాజురా, , ఇల్లూరి నవీన్, చెన్నం స్వామి, లింగంశెట్టి శ్రీనివాసరావు, ఎకిటీల కృష్ణారావు, సిదా కృష్ణ ,లంకె మల్ల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు

## రైతు కాలనీ కోట మైసమ్మ ఆలయంలో భారీ ఎత్తున పూజా కార్యక్రమాలు.

**కౌన్సిలర్ శ్రావణి పూజలు, అన్న వితరణ.**
**హాజరైన మున్సిపల్ చైర్మన్ అగునూరు బస్వం, కౌన్సిలర్లు.**

షాద్నగర్ నిర్భయవార్త ప్రతినిధి : అమావాస్య వేళ అందరూ చల్లగా ఉండాలని కోరుకుంటూ అమ్మవారిని కొలిచారు.. పూజా కార్యక్రమాల ద్వారా ఆధ్యాత్మిక వెలుగులు పంచారు.. షాద్ నగర్ పట్టణంలోని రైతు కాలనీలో గల కోట మైసమ్మ ఆలయంలో బుధవారం ఈ కార్యక్రమం జరిగింది. స్థానిక కౌన్సిలర్ "నడికూడ శ్రావణి" ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పూజా కార్యక్రమాలతో పాటు, ఆమె అన్న వితరణ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ చైర్మన్ అగ్గనూరు బస్వం ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఆయనతోపాటు కౌన్సిలర్లు పెంటయ్య, మురళీమోహన్ అప్పి, సీఎస్కే అసోసియేషన్ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి రమాదేవి దంపతులు, సేవా సమితి అధ్యక్షులు మల్లేష్ గౌడ్, అదేవిధంగా రైతు కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్ష కార్యదర్శులు జర్నలిస్ట్ కేపీ, శుక్ర వర్ధన్ రెడ్డిలు హాజరయ్యారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ బస్వం మాట్లాడుతూ ప్రతి అమావాస్య రోజున యజ్ఞ యాగాదులు, ప్రత్యేక పూజలు నిర్వహించడం సంతోషకరమని అన్నారు. ఆధ్యాత్మిక వాతావరణం ఉన్న ప్రతి చోట ఆనందోత్సాహాలు వెల్లివిరుస్తాయని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ఆలయ సేవాసమితి ఆధ్వర్యంలో జరుగుతున్న కార్యక్రమాలను ఆయన ప్రశంసించారు. అనంతరం కార్యక్రమానికి విచ్చేసిన మున్సిపల్ చైర్మన్ బస్వంను ఘనంగా సత్కరించారు. కౌన్సిలర్లు మురళీమోహన్ (అప్పి) దంపతులు, పెంటయ్య, రైతు కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు జర్నలిస్ట్ కేపీ, కార్యదర్శి శుక్ర వర్ధన్ రెడ్డి, కోట మైసమ్మ సేవాసమితి అధ్యక్షుడు మల్లేష్ గౌడ్, సీఎస్కే గ్రీన్ విల్లా అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, రమాదేవి దంపతులు, కాలనీవాసులు వెంకటేశ్వర రెడ్డి, శివ నాగయ్య, స్వరాజ్ బాబు, మాజీ కౌన్సిలర్ విజయలక్ష్మి , జర్నలిస్టులు రాఘవేంద్ర గౌడ్, నరసింహారెడ్డి, శివకుమార్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.



## బీఆర్ఎస్ హయాంలో విద్యాలయాల అభివృద్ధి.

**16 లక్షలు మంజూరు చేసిన మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్.**
**ఐడిబిఐ బ్యాంకు సహకారంతో వాటర్ ఫిల్టర్, కంప్యూటర్ల ఏర్పాటు.**

షాద్నగర్ నిర్భయవార్త ప్రతినిధి : షాద్ నగర్ పట్టణంలోని క్రిస్టియన్ కాలనీలో గల ప్రభుత్వ పాఠశాల అభివృద్ధి విషయంలో అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం కీలకపాత్ర పోషించిందని మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ ఎంఎస్ నటరాజన్, మాజీ కోఆప్షన్ సభ్యుడు ఒగ్గు కిషోర్, పద్మ స్టీఫెన్ తెలిపారు. అప్పటి ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ కృషితో మన ఊరు మనబడి కింద పాఠశాలలో బెంచీలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అదేవిధంగా 16 లక్షలతో పాఠశాలకు ప్రహరీ నిర్మాణం, వాష్ రూమ్ ల ఏర్పాటు, విద్యుతీకరణ వంటి కార్యక్రమాలు చేపట్టామని వెల్లడించారు. ఇక ఐడిబిఐ బ్యాంకు వారిని సంప్రదించడం ద్వారా లక్ష 25 వేల తో వాటర్ ఫిల్టర్, కంప్యూటర్ వసతి ఏర్పాటు చేసినట్లు వివరించారు. పాఠశాల చెట్టు పారిశుద్ధ్య కార్యక్రమాలు కూడా క్రమం తప్పకుండా నిర్వహించామని స్పష్టం చేశారు. ప్రస్తుత ప్రభుత్వం, అధికారులు స్పందించి పాఠశాలకు అవసరమైన మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా వారు కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ ఎమ్మెస్ నటరాజ్, మాజీ కోఆప్షన్ సభ్యుడు ఒగ్గు కిషోర్, పద్మ స్టీఫెన్




## మాటూరు గ్రామంలో ఉపాధి హామీ పథకం కింద సిమెంట్ రోడ్ల నిర్మాణానికి శ్రీకారం

యాదాద్రి భువనగిరి జిల్లా నిర్భయవార్త ప్రతినిధి : మోట కొండూరు మండలం మాటూరు గ్రామంలో ఉపాధి హామీ పథకం కింద మంజూరైన సిమెంట్ రోడ్ల నిర్మాణ పనులను బుధవారం సర్పంచ్ జన్నె సిద్ధులు, ఉప సర్పంచ్ బైరపాక రాములు ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ పనులకు సుమారు రూ. 20 లక్షల అంచనా వ్యయం కేటాయించబడింది. ఇటీవల ఆలేరు నియోజకవర్గ శాసన సభ్యులు మరియు ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య చేత ఫౌండేషన్ కార్యక్రమం నిర్వహించబడింది. గ్రామంలో ఉపాధి హామీ పథకం కింద మంజూరైన అన్ని పనులను మార్చి చివరి వారంలోగా పూర్తి చేయాల్సిన అవసరం ఉందని జిల్లా అధికారులు తెలిపారు. 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన మెటీరియల్ కాంపొనెంట్‌ను అదే సంవత్సరం మార్చి 31లోపు ఖర్చు చేయకపోతే, ఆ నిధులు లాప్స్ అవుతాయని ఉన్నతాధికారులు పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో పనులను వేగవంతంగా పూర్తి చేయాల్సిన బాధ్యత సంబంధిత సర్పంచ్ లపై ప్రజాప్రతినిధులపై ఉందని తెలిపారు. అలాగే నిర్మాణ పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాల్సిన అవసరాన్ని ఇంజనీర్లు సూచించారు. ముఖ్యంగా ఎండాకాలంలో నీటి కొరత కారణంగా సీసీ రోడ్ల క్యూరింగ్ సక్రమంగా జరగకపోవచ్చని, అందువల్ల క్యూరింగ్ పై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సూచించారు. అభివృద్ధి పనులు ఎక్కువ కాలం మన్నికగా ఉండాలంటే నాణ్యత ప్రమాణాలు తప్పనిసరి అని అధికారులు తెలిపారు.



# మూసీ.. రభస!



## అసెంబ్లీలో గరం గరం

- బ్యాన్ చేసిన కంపెనీకి డీపీఆర్ బాధ్యతలా?
- 18 నెలల్లో రావాల్సిన డీపీఆర్ 2 నెలల్లో అందజేత
- ఈ మాయ ఏంటో ప్రభుత్వమే చెప్పాలి
- ₹16 వేల కోట్ల ప్రాజెక్ట్ ₹లక్షన్నర కోట్లకు ఎలా పెరిగింది
- మూసీ బ్యూటిఫికేషన్ పేరుతో పేదల ఆస్తులు ధ్వంసం
- ఏకంగా 10వేలకు పైగా ఇళ్లకు నోటీసులు
- రేవంత్ పాలనలో జరుగుతుంది గృహమేధ యాగం
- ప్రశ్నోత్తరాల కార్యక్రమంలో ప్రభుత్వాన్ని నిలదీసిన కేటీఆర్



## మూసీపై చర్చకు సిద్ధం: మంత్రి శ్రీధర్ బాబు..

మంత్రి శ్రీధర్ బాబు సమాధానమిస్తూ.. మూసీ ప్రాజెక్ట్‌పై ఇంకా డీటెయిల్‌గా చర్చించేందుకు తాము సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు. అవసరమైతే దీనిపై లఘు చర్చ పెడదామన్నారు. ఇది ప్రశ్నోత్తరాల సమయమని.. తొమ్మిది నిమిషాలకు మించి ఒక ప్రశ్నపై చర్చించకూడదని బీఏసీలో నిర్ణయం తీసుకున్నామని మంత్రి తెలిపారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు బీఏసీలో చెప్పిన విషయాన్ని వారి సభ్యులకు కూడా చెప్పాలని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. ఒక ప్రశ్నపైనే సభా సమయాన్ని వృధా చేయొద్దన్నారు. మూసీ ప్రాజెక్ట్ డీపీఆర్‌ను యుద్ధ ప్రాతిపదికన తాము సిద్ధం చేయలేదని తెలిపారు. 2024 డిసెంబర్‌లో డీపీఆర్ తయారీ కోసం మెయిన్ హార్ట్ కంపెనీకి బాధ్యత అప్పగించామన్నారు. ఫిబ్రవరి 2026లో డీపీఆర్ సిద్ధమైందని చెప్పారు. 50 మీటర్ల బఫర్ జోన్ ఉండాలని 2016లో గత బీఆర్ఎస్ ప్రభుత్వమే జీవో ఇచ్చిందని.. ఆ జీవోనే తాము అమలు చేస్తున్నామని తెలిపారు. వచ్చే బోర్డ్ మీటింగ్‌లో ఏడీబీ నుంచి అప్రూవల్ వస్తుందని ఆశిస్తున్నామన్నారు. ఆ సంస్థ ఇవ్వకపోతే మరో సంస్థ ఇస్తుందన్నారు. మెయిన్ హార్ట్ కంపెనీ అనేక పనులు చేసిందని చెప్పుకొచ్చారు. గత ప్రభుత్వంలో మొదలుపెట్టిన ఏ పనినీ తాము ఆపలేదని మంత్రి శ్రీధర్ స్పష్టం చేశారు.

హైదరాబాద్, నిర్భయవార్త ప్రతినిధి :

## ASSEMBLY SPECIAL

అసెంబ్లీలో మూసీ నది వ్యవహారం గందరగోళంగా మారింది. బుధవారంనాటి ప్రశ్నోత్తరాల కార్యక్రమం హాట్ హాట్‌గా సాగింది.. సభ ప్రారంభం కాగానే స్పీకర్ ప్రసాద్ కుమార్ ప్రశ్నోత్తరాలను చేపట్టారు.. ముందుగా మూసీ ప్రక్షాళనపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే కేటీఆర్ సభలో ప్రస్తావించారు. "పాకిస్థాన్‌లో బ్యాన్ చేసిన మెయిన్ హార్ట్ అనే కంపెనీకి మూసీ డీపీఆర్ తయారీ బాధ్యత ఇచ్చారు. డీపీఆర్ తయారీకి 18 నెలలు పడుతుందని చెప్పారు. కానీ, రెండు నెలల్లో ఎలా డీపీఆర్ తయారైంది? ఆ చమత్కారం ఏంటో చెప్పాలి" అని ప్రభుత్వాన్ని అడిగారు. మూసీ ప్రక్షాళన విషయంలో తమకు ఎలాంటి వ్యతిరేకత లేదని, అయితే ప్రభుత్వం ఈ ప్రాజెక్ట్ పేరుతో లక్షన్నర కోట్ల రూపాయల దోపిడీకి పాల్పడుతున్నందున దాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని అన్నారు. మూసీ ప్రాజెక్టుకు సంబంధించిన పలు కీలక అంశాలపై కేటీఆర్ సహా బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ప్రభుత్వాన్ని తీవ్రంగా నిలదీశారు. ముఖ్యంగా డీపీఆర్ తయారీ, ఇళ్ల కూల్చివేతలు, భూసేకరణ, ప్రాజెక్ట్ వ్యయం పెంపు, అలాగే.. ప్రభుత్వం చేస్తున్న విభిన్న ప్రకటనల్లో ఉన్న విరుద్ధతలను ఎత్తి చూపుతూ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కేటీఆర్, సుధీర్ రెడ్డి, కాలేరు వెంకటేష్, బండారు లక్ష్మారెడ్డి కలిసి మూసీ ప్రాజెక్టుపై అనేక సందేహాలను వ్యక్తం చేశారు. మొత్తం ₹16వేల కోట్లతో పూర్తయ్యే ప్రాజెక్టును ₹లక్షన్నర కోట్లకు పెంచడం వెనుక ఉద్దేశ్యం ఏమిటో ప్రభుత్వం చెప్పాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి ఒకవైపు లక్షన్నర కోట్లు అంటుండగా, సభలో మాత్రం నాలుగు, ఐదు వేల కోట్లు అని చెప్పడం ఎలా సాధ్యమైందని ప్రశ్నించారు.



### కాంగ్రెస్ నిర్వాకంతోనే మూసీ మురికికూపం..

మూసీ నదిని మురికి కూపంగా మార్చింది కాంగ్రెస్ పార్టీయేనని కేటీఆర్ ఆరోపించారు. ఇప్పుడు అదే పార్టీ ప్రజల పేరుతో భారీ ప్రాజెక్ట్ పేరుతో అవినీతి చేయాలని చూస్తోందని అన్నారు. ప్రభుత్వం వద్ద డీపీఆర్ ఉంటే వెంటనే సభలో ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు. 50 మీటర్ల బఫర్ జోన్ అని చెప్పి, ఐదు కిలోమీటర్ల దూరంలో ఉన్న హనుమాన్ నగర్‌కు నోటీసులు ఇవ్వడం ప్రభుత్వ అస్పష్టతకు నిదర్శనమని విమర్శించారు. మొదట 1,400 ఇళ్లు కూల్చివేస్తామని చెప్పి, ప్రస్తుతం 10,000 ఇళ్లకు పైగా నోటీసులు ఇవ్వడం ఎలా జరిగిందో ప్రభుత్వం చెప్పాలని డిమాండ్ చేశారు.

### బ్యాన్ చేసిన కంపెనీకి డీపీఆర్ బాధ్యతలా..

సొంత జిల్లా ఖమ్మంలోనే ఇళ్లు కూల్చివేస్తున్నా ఉప ముఖ్యమంత్రికి కనీస సమాచారం లేదని కేటీఆర్ అన్నారు. ప్రభుత్వం వద్ద నిధులు లేవని, సరైన ప్రణాళిక లేదని, ఏషియన్ డెవలప్‌మెంట్ బ్యాంక్ లోన్ కూడా లేదని స్పష్టం చేశారు. మూసీ ప్రాజెక్ట్ డీపీఆర్ తయారీని 'మెయిన్ హార్ట్' అనే కంపెనీకి అప్పగించారని, ఈ కంపెనీని సింగపూర్, పాకిస్తాన్, భారతదేశంలోని అనేక సంస్థలు బ్యాన్ చేశాయని తెలిపారు. గతంలో ఇదే అసెంబ్లీలో డీపీఆర్ తయారీకి కనీసం 18 నెలలు పడుతుందని చెప్పి, ఇప్పుడు కేవలం రెండు నెలల్లో డీపీఆర్ సిద్ధమైందని చెబుతుండటం అనుమానాస్పదమని అన్నారు. రెండు నెలల్లో అద్భుతంగా డీపీఆర్ తయారు చేసి ఉంటే, దాన్ని ప్రజల ముందుంచాలని డిమాండ్ చేశారు.

### రుణంపై గ్యారెంటీ లేదన్న బ్యాంకర్లు..

మూసీ ప్రాజెక్టుకు ఏషియన్ డెవలప్‌మెంట్ బ్యాంక్ రుణం ఇవ్వడానికి అంగీకరించిందని మంత్రి శ్రీధర్ బాబు సభలో చెప్పారని, కానీ బ్యాంక్ అధికారులను సంప్రదించగా జనవరి 23 నాటికి ఎలాంటి డీపీఆర్ తమకు అందలేదని, కాబట్టి రుణంపై ఎలాంటి అంగీకారం లేదని స్పష్టం చేశారని తెలిపారు. మార్చి 11న కూడా అదే విషయాన్ని ఏడీబీ మరోసారి స్పష్టం చేసిందని అన్నారు. ప్రభుత్వం తన సమాచారాన్ని సరిదిద్దుకోవాలి లేదా కావాలనే ప్రజలను, సభను తప్పుదోవ పట్టిస్తున్నదా అనే అనుమానం కలుగుతోందని కేటీఆర్ వ్యాఖ్యానించారు.

### ప్రభుత్వానికి ప్రశ్నల వర్షం..

ప్రభుత్వం వద్ద డీపీఆర్ ఉందా లేదా అన్న విషయానికే స్పష్టమైన సమాధానం లేదని కేటీఆర్ విమర్శించారు. మూసీ రివర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఎండీ సైతం డీపీఆర్ లేదని చెబుతున్నారని అన్నారు. ఎన్ని ఇళ్లు కూల్చివేస్తున్నారనే విషయానికీ ప్రభుత్వం సరైన వివరాలు ఇవ్వడం లేదన్నారు. ప్రభుత్వం ఫైవ్ స్టార్ హోటళ్లలో ప్రజెంటేషన్లు చేయకుండా, బాధితులతో ప్రజల మధ్యే ప్రజెంటేషన్ ఇవ్వాలని తాము డిమాండ్ చేసినట్లు తెలిపారు. ఈ కారణంగానే ప్రభుత్వం ఏర్పాటు చేసిన పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌కు బీఆర్ఎస్ హాజరుకాలేదని స్పష్టం చేశారు.



### మూసీ అభివృద్ధి జరగాలి: ఎమ్మెల్యే దానం నాగేందర్

హైదరాబాద్ అభివృద్ధి కోసం మూసీ పునరుద్ధరణకు కేటీఆర్ రూపకల్పన చేశారని.. కానీ ఈనాడు దాన్ని ఎందుకు అడ్డుకుంటున్నారో అర్థం కావడం లేదని ఎమ్మెల్యే దానం నాగేందర్ అన్నారు. మూసీ మురికి కాలువగా మారిందని తెలిపారు. మూసీ అభివృద్ధి జరగాలని అన్నారు. గతంలో ప్లాన్ లేకుండా ట్రాక్ వేశారని.. అది ఇప్పుడు లేకుండా పోయిందని ఎమ్మెల్యే దానం నాగేందర్ సభలో తెలిపారు. ఈ దశలో ప్రభుత్వ నుంచి సరైన రీతిలో సమాధానం రాకపోవడంతో బిఆర్ఎస్ సభ్యులు సభ నుంచి వాకౌట్ చేశారు.

### రేవంత్ గృహమేధ యాగం..

మూసీ పునరుజ్జీవం ప్రాజెక్టుతో వేలాది మంది నష్టపోతున్నారని తెలిపారు. మూసీ ప్రాజెక్టుతో రేవంత్ సర్కార్ గృహ మేధ యాగం చేస్తోందని మండిపడ్డారు. బ్లాక్ లిస్ట్ చేసిన కంపెనీలకు కాంట్రాక్టు ఎందుకిస్తున్నారని ప్రశ్నించారు. డీపీఆర్ లేకుండా హడావిడిగా ఇళ్లు ఎందుకు కూలుస్తున్నారని అడిగారు.



### జీవనోపాధి దెబ్బతీస్తే ఎలా?

మూసీ ప్రాజెక్టుపై కేటీఆర్ మాట్లాడుతూ.. ఎన్నిదశల్లో అమలు చేస్తారు, ఎంత భూసేకరణ జరుగుతుంది, ఎన్ని ఇళ్లు కూల్చివేస్తారు అనే విషయాలను ప్రభుత్వం స్పష్టంగా వెల్లడించాలని డిమాండ్ చేశారు. గెజిట్ ప్రకారం 10,000 పైగా ఇళ్లు కూల్చివేతకు గురవుతాయని, 3,260 ఎకరాల భూమి సేకరణ జరుగుతుందని పేర్కొన్నారు. బఫర్ జోన్‌ను విస్తరించామని స్థానిక ఆర్డీవో చెబుతున్నారని, అసలు బఫర్ జోన్ ఎంత వరకు పెంచారో, దానికి ప్రమాణాలు ఏమిటో ప్రభుత్వం వివరించాలని డిమాండ్ చేశారు. మూసీ ప్రాజెక్ట్ పేరిట ప్రజల ఆస్తులు, ఇళ్లు, జీవనోపాధిపై దెబ్బతీసే చర్యలను బీఆర్ఎస్ ఎట్టి పరిస్థితుల్లోనూ అంగీకరించబోదని, పారదర్శకత లేకుండా తీసుకునే ప్రతి నిర్ణయాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తామని కేటీఆర్ స్పష్టం చేశారు.

### కేటీఆర్‌కు భట్టి కౌంటర్..

మురికి కూపంలో జీవిస్తున్న ప్రజల జీవన స్థితి గతులను మార్చాలని రాష్ట్ర ప్రభుత్వం సంకల్పించిందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. సామాజిక బాధ్యతతో ప్రభుత్వం ముందుకు వెళ్తోందని అన్నారు. సభలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే కేటీఆర్ ప్రశ్నలకు సమాధానం చెబుతూ.. 'అక్కడి ప్రజల జీవితాలు మారొద్దని మీరు కోరుకుంటున్నారా? అని ప్రశ్నించారు. మూసీ అభివృద్ధి జరగవద్దని మీరు చెబుతున్నారా. ప్రతిదానికి అడ్డుపడుతున్నారు. పేదవాళ్లు పేదవాళ్లుగానే ఉండాలని కోరుకుంటున్నారా? మురికి కూపంలో ఉండేవారు అక్కడే ఉండాలని కోరుకుంటున్నారా. సలహాలు, సూచనలు ఉంటే ఇవ్వండి. మీలాగా ప్రచార ఆర్భాటాలు చేసి వదిలేసే ప్రభుత్వం కాదు మాది' అంటూ కేటీఆర్‌కు స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు.



# సినిమా సిత్రం

## మిల్క్ బ్యూటీకి.. క్రేజీ ఆఫర్లు

### బాలీవుడ్‌లో వరుస ప్రాజెక్టులు

ప్రస్తుతం తమన్నా బాలీవుడ్‌లో వరుస పెట్టి క్రేజీ ప్రాజెక్టులు చేస్తోంది మిల్కీ బ్యూటీ తమన్నా. షాహిద్ కపూర్‌తో కలిసి నటిస్తోన్న ఓరోమియో ఆన్ సెట్స్ లో ఉంది. అలాగే సిద్ధార్థ్ మల్హోత్రాతో కలసి `వాన్ లోనూ నటించింది. ఈ సినిమా విడుదలకు సిద్ధంగా ఉంది. ఇవి కాకుండా అజయ్ దేవగన్, సంజయ్ దత్ వంటి స్టార్ హీరోల సరసన రెంజర్ వంటి భారీ చిత్రాల్లోనూ ఛాన్స్ అందుకుంది. ఇవిగాక మరో రెండు మూడు చిత్రాలకు కమిట్ అవుతుందనే వార్తలు అంతకంతకు వేడెక్కిస్తున్నాయి. అంటే 2026 క్యాలెండర్ మొత్తం తమన్నా బాలీవుడ్ సినిమాలతో నిండినట్లే. అలాగే ఓటీటీ ప్లాట్‌ఫామ్స్ పైన కూడా తమన్నా బాలీవుడ్ వెబ్ సిరీస్‌లతోనే బిజీగా ఉంది. గతంలో ఆమె నటించిన హిందీ సిరీస్‌లకు మంచి గుర్తింపు రావడంతో అక్కడ ఆమెకు భారీ రెమ్యునరేషన్ తో పాటు ప్రాధాన్యత ఉన్న పాత్రలు లభిస్తున్నాయి. ఈ క్రమంలోనే దక్షిణాది నుంచి వస్తున్న సాధారణ కమర్షియల్ సినిమాల కంటే, బాలీవుడ్‌లో కంటెంట్ ఉన్న చిత్రాలకే ఆమె ఓటు వేస్తోంది. ఇప్పటి వరకూ కమిట్ అయిన హిందీ చిత్రాలు చూస్తే? 2026 సంవత్సరం తమన్నా కెరీర్‌లో హిందీ ఇయర్ అని చెప్పొచ్చు. అలాగని పూర్తిగా సౌత్ సినిమాలకు దూరంగా కాదు. సరైన అవకాశాలు వచ్చాయంటే? కాదనకుండా పనిచేస్తుంది. అందులో ఎలాంటి సందేహం లేదు. ఎందుకంటే తమన్నా? ఒకే భాషకు పరిమితమై పనిచేసే నటి కాదు. అమ్మడి ముందు అన్ని భాషలు సమానమే.



## శ్రీముఖి.. గ్లామర్ షో

ఆకట్టుకుంటున్న బుల్లితెర రాములమ్మ

బుల్లితెర రాములమ్మగా పేరు తెచ్చుకున్న శ్రీముఖి, ఇప్పుడు తన లుక్స్‌తో ఇంటర్నెట్‌లో సెగలు పుట్టిస్తోంది. లేటెస్ట్ గా ఆమె షేర్ చేసిన ఫోటోలు చూస్తుంటే ఫ్యాషన్ విషయంలో తన రూట్ పూర్తిగా మార్చేసినట్లు అనిపిస్తోంది. వైట్ బ్లేజర్, జీన్స్‌లో అమె ఇస్తున్న ఫోజులు ఇప్పుడు సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారాయి. శ్రీముఖి కేవలం యాంకర్‌గానే కాకుండా, తన స్టైల్ స్టేట్‌మెంట్‌తో నేటి జనరేషన్ ఆడియన్స్‌ను ఇన్‌స్పైర్ చేస్తోంది.ఈ ఫోటోషూట్‌లో శ్రీముఖి మేకోవర్ చాలా వెరైటీగా ఉంది. విరబోసిన జుట్టు, కళ్ళజోడుతో ఆమె ఇస్తున్న ఫోజులు ఒక పర్ఫెక్ట్ 'మ్యాడ్' వైబ్‌ను క్రియేట్ చేస్తున్నాయి. గతంలో కాస్త బొద్దుగా కనిపించిన ఈ బ్యూటీ, ఇప్పుడు చాలా ఫిట్‌గా తయారై అందరినీ ఆశ్చర్యపరుస్తోంది. అతిగా ఆభరణాలు వాడకుండా, సింపుల్ మేకప్‌తోనే తన గ్లామర్‌ను ఎలివేట్ చేసిన తీరు బాగుంది. ఫ్యాషన్ ప్రపంచంలో తనకంటూ ఒక మార్క్ క్రియేట్ చేయాలనే ఆమె తపన ఈ క్లిక్స్‌లలో స్పష్టంగా కనిపిస్తోంది. ఎప్పటికప్పుడు కొత్త లుక్స్‌తో మెరిసిపోతూ ఇండస్ట్రీలో తన ప్రాధాన్యత తగ్గకుండా చూసుకుంటోంది. ఈ లేటెస్ట్ ఫోటోషూట్ పిక్స్ ఇప్పుడు ఆమె ఫ్యాన్స్‌కు కన్నుల పండుగగా మారాయి..




## ధురంధర్.. క్రేజ్

- బెంగళూరు, ముంబైలోనూ ₹2వేల పైమాటే
- అయినా టికెట్లు లభించని పరిస్థితి

### దేశ రాజధానిలో టికెట్ ధర ₹3100

రణవీర్ సింగ్ నటించిన మోస్ట్ అవేటెడ్ స్పై థ్రిల్లర్ 'ధురంధర్ 2:ది రివెంజ్' బాక్సాఫీస్ వద్ద ప్రకంపనలు సృష్టిస్తోంది. మరికొన్ని గంటల్లో ప్రీమియర్స్ తో విడుదల కానున్న ఈ సినిమా కోసం సినీ ప్రియులు ఎంతగా ఎదురు చూస్తున్నారో అడ్వాన్స్ బుకింగ్స్ చూస్తే అర్థమవుతోంది. ఇప్పటికే అడ్వాన్స్ బుకింగ్స్ వంద కోట్ల దాటేశాయి. మొదటి రోజు రూ. 250 కోట్లు ఉండే ఛాన్స్ ఉందని ట్రేడ్ అంచనా వేస్తుంది. అయితే ఈ సినిమా ఇప్పుడు టికెట్ ధరలతో అందరినీ ఆశ్చర్యానికి గురి చేస్తోంది. దేశ రాజధాని ఢిల్లీలో ఒక టికెట్ ధర ఏకంగా రూ. 3100 పలుకుతుండటం ఇప్పుడు హాట్ టాపిక్ గా మారింది. సాధారణంగా పెద్ద సినిమాలకు టికెట్ ధరలు పెంచడం చూస్తుంటాం, కానీ 'ధురంధర్ 2' ఆ హద్దులను చెరిపేసింది. ఢిల్లీలోని ఐనాక్స్ మెగాప్లెక్స్ లోని ఒక ప్రీమియం స్క్రీన్ లో ఒక టికెట్ ధరను ₹3,100 గా నిర్ణయించారు. కేవలం 42 సీట్ల సామర్థ్యం ఉన్న ఈ లగ్జరీ స్క్రీన్ లోని రీక్లైనర్ సీట్ల కోసం ఈ స్థాయి ధరను ఫిక్స్ చేశారు. దీనికి అదనంగా బుక్ మై షో వంటి ప్లాట్‌ఫామ్ చార్జీలు కలిపితే మరో రూ. 45 వరకు పెరుగుతుంది. అయినప్పటికీ, ఈ షోలకు సంబంధించిన టికెట్లు హాట్ కేకుల్లా అమ్ముడవుతుండటం రణవీర్ సింగ్ క్రేజ్ కు నిదర్శనం. కేవలం ఢిల్లీలోనే కాదు, ముంబైలోని బోర్విలి ఐనాక్స్ మెగాప్లెక్స్ లో కూడా టికెట్ ధర రూ. 3,100 చేశారు. బెంగళూరు వంటి నగరాల్లో కూడా డైన్‌ఇన్ స్క్రీన్ల టికెట్లు రూ. 2,000 నుండి రూ. 2,900 మధ్య విక్రయించబడుతున్నాయి. ఈ స్థాయిలో ధరలు ఉన్నప్పటికీ షోస్ హౌస్ ఫుల్ అవుతున్నాయి. ఇప్పటికే దేశవ్యాప్తంగా లక్షలాది టికెట్లు అమ్ముడయ్యాయి. హిందీ వెర్షన్ తో పాటు తెలుగులో కూడా ఈ సినిమాపై భారీ అంచనాలు ఉండటంతో, బాక్సాఫీస్ వద్ద 'ధురంధర్ 2' పాత రికార్డులన్నింటినీ తుడిచిపెట్టేలా కనిపిస్తోంది.




## సింపుల్.. స్మైల్!


### రాశీ అందాల మెరుపులు

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ ఉస్తాద్ భగత్ సింగ్ సినిమాతో ప్రేక్షకులను మాయ చేయడానికి సిద్ధమయ్యింది రాశీఖన్నా. మరో హీరోయిన్ శ్రీ లీల తోపాటు నటిస్తోంది. ఈ సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్ ను ఘనంగా నిర్వహించారు. ఆ ఈవెంట్లో శ్రీ లీల తో పాటు రాశి ఖన్నా కూడా సందడి చేశారు. ముఖ్యంగా తన గ్లామర్ టచ్ తో ఉస్తాద్ ఈవెంట్లో స్పెషల్ అట్రాక్షన్ గా నిలిచింది రాశిఖన్నా. హెవీ ఎంబ్రాయిడరీ తో డిజైన్ చేసిన లెహంగాను ధరించి.. అందుకు తగ్గట్టుగా జువెలరీతో మరింతగా ఆకట్టుకుంది. ఇకపోతే నైట్ ఈవెంట్లో తన దుస్తులతో ఈవెంట్ కే స్పెషల్ అట్రాక్షన్ గా నిలిచింది. లెహంగాను చేతులతో పట్టుకొని.. స్టేజ్ పైకి అడుగులు వేస్తూ పదహారణాల తెలుగమ్మాయిలా అందరి దృష్టిని ఆకర్షించింది రాశి ఖన్నా. ఇక ఆ ఫోటోలను ఇప్పడు తాజాగా తన ఇంస్టాగ్రామ్ ఖాతా ద్వారా షేర్ చేసింది. ప్రస్తుతం ఈ ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ గా మారుతున్నాయి. అమ్మడి అందానికి అభిమానులు సైతం ఫిదా అవుతున్నారు. సింపుల్ స్మైల్ తో తన గ్లామర్ టచ్ తో ఈవెంట్ కే కొత్త అందాన్ని తీసుకొచ్చింది ఈ లేడీ బ్యూటీ.



## అవ్‌నీత్ హల్‌చల్!

డెనీమ్‌కు బ్రాండ్ అంబాసిడర్



సోషల్ మీడియా సెన్సేషన్ అవ్‌నీత్ కౌర్ తన లేటెస్ట్ ఫొటో షూట్ తో ఇంటర్నెట్‌లో మంటలు పుట్టిస్తోంది. తాజాగా ఈ యంగ్ బ్యూటీ పోస్ట్ చేసిన ఫొటోలు కుర్రాళ్ల గుండెల్లో విరహాగ్ని రాజేస్తున్నాయి. బటన్ లెస్ డెనిమ్ ప్యాంట్, బ్రాండెడ్ ఇన్నర్ వేర్ ధరించి ఈ భామ ఫోజులిచ్చిన తీరు నెటిజన్లను కట్టిపడేస్తోంది. ముఖ్యంగా బాటమ్ దుస్తుల స్టైలింగ్‌లో అవ్‌నీత్ బోల్డ్ నెస్ ఇప్పుడు సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారింది. అవ్‌నీత్ ఫ్యాషన్ సెన్స్ ఎప్పుడూ వినూత్నంగా ఉంటుంది కానీ ఈసారి తన స్టైలింగ్‌ను మరో లెవల్‌కు తీసుకెళ్లిందంటూ ఫ్యాన్స్ ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు. వైట్ అండ్ బ్లూ కాంబినేషన్ దుస్తుల్లో అవ్ నీత్ సొగసులు నెట్టింట మైండ్ బ్లాక్ చేస్తున్నాయి. కేవలం గ్లామర్ మాత్రమే కాకుండా.. కెమెరా ముందు పలికించిన హావభావాలు ఈ ఫోటో షూట్‌కు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. నవాజుద్దీన్ సిద్ధిఖీ సరసన టీకూ వెడ్స్ షేరు చిత్రంలో హీరోయిన్‌గా నటించి బాలీవుడ్‌లో తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు సంపాదించుకుంది. ఈ సినిమా అమెజాన్ ప్రైమ్ వీడియోలో విడుదల కాగా అవ్ నీత్ నటనకు మంచి మార్కులు పడ్డాయి. ప్రస్తుతం అవ్‌నీత్ వరుస ప్రాజెక్టులతో బిజీగా గడుపుతోంది.

Edited, Printed, Published and Owned by Bavanari Ravi kumar. Printed at M/s Manikanta Enterprises, H.No.4-207/12, Balaji Enclave, Jillelguda Village, Saroornagar Mandal, Dist.Rangareddi, Telangana State.
Published at H.No.4-207/12, Balaji Enclave, Jillelguda Village, Saroornagar Mandal, Dist.Rangareddi, Telangana State. Editor: Bavanari Ravi Kumar. RNI No.TELTEL/2014/55197